

# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

ఆదివారం | 02 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 11


## ఎన్నికల సామాగ్రి భద్రత విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి

### – కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం, ఏప్రిల్ 1 (మనం బ్యూరో) :** ఎన్నికల సామాగ్రి భద్రత విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయ వెనుక భాగాన ఏర్పాటుచేసిన ఇవిఎం గోడౌన్ ను వివిధ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరిచారు. ఇసిఐఎల్ నుండి 2,197 వివి ప్యాట్స్ జిల్లాకు చేరినట్లు, వాటిని భద్రపరచుటకు గోడౌన్ తెరచినట్లు ఆయన అన్నారు. వివి ప్యాట్ లను స్కాన్ చేసి భద్రపరచాలన్నారు. గోడౌన్ లోపల భద్రతకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అగ్నిమాపక పరికరాలు పనిచేసే విధంగా చూడాలని ఆయన అన్నారు. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, కలెక్టరేట్ ఎన్నికల పర్యవేక్షకులు రాంబాబు, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి అబ్దుల్ రంజాన్, బిజెపి పార్టీ ప్రతినిధి జి. విద్యాసాగర్, సిపిఎం పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, ఐఎన్సిపార్టీ ప్రతినిధి ఎస్కె. తాజోద్దీన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మర్రి శ్రీనివాస్, టి.డి.పి పార్టి ప్రతినిధి ఎన్.రాంబాబు అధికారులు తదితరులు వున్నారు.

## పంట నష్టంపై సమగ్ర నివేదికలివ్వండి

### – అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్

### – 2600 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా



వివరాలు 5లో..




## 'పది' పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### – డిఇఒ సోమశేఖర శర్మ

వివరాలు 3లో..

## రిసోర్స్ పర్సన్ షబానాకు కలెక్టర్ అభినందన



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 1 (మనం ప్రతినిధి) :** తడి, పొడి వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాలపై రిసోర్స్ పర్సన్ షబాన సేవలను జిల్లా కలెక్టర్ అనుదీప్ అభినందించారు. జాతీయ స్థాయిలో స్వచ్ఛత పై అవార్డు సాదించిన సందర్భంగా శనివారం ఐడిఓసి కార్యాలయంలో అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహణపై అవార్డు సాధించడం చాలా సంతోషమని చెప్పారు. పరిసరాల పరిశుభ్రతకు వ్యర్థాలను ఎప్పటికపుడు పరిశుభ్రం చేస్తున్నానరని, వాటిని వర్మి కంపోస్టు తయారు చేయడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. పరిసరాలు పరిశుభ్రకు చేపట్టిన స్వచ్ఛతపై రిసోర్స్ పర్సన్ షబానా కేరళ రాష్ట్రంలోని, భువనేశ్వర్ లోని జిడ్ని, టెంకనాల్ మున్సిపాల్టీలను సందర్శించినట్లు చెప్పారు. ఆ మున్సిపాల్టీలలో మానవ మల, మూత్రాలను ఫ్లీకల్ స్లెడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంటు ద్వారా శుద్ధి చేయుట, ఎరువుగా తయారు చేయుట, ఆరోగ్య, ఆహార కేంద్రాలను, పచ్చళ్ల తయారు చేయు యూనిట్లు, పార్కులు, వైకుంఠ దామాలు నిర్వహణ తీరును పరిశీలించారని చెప్పారు. అనంతరం ఈ నెల 29వ తేదీన జాతీయస్థాయిలో ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో స్వచ్ఛతకు అవార్డు సాధించారని చెప్పారు. స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహణతో కొత్తగూడెం మున్సిపాల్టీ ఆదర్శంగా తయారవుతున్నదని, ప్రజలు కూడా స్వచ్ఛ కార్యక్రమాలకు సహాకారం అందిస్తూ ఇంటింటి నుండి వెలువడే వ్యర్థాలను మున్సిపల్ సిబ్బందికి అందచేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘు, ఏ ఈ రాము తదితరులు పాల్గొన్నారు.

# సంపద పెంచే దిశగా గొర్రెల పంపిణీ పథకం అమలు

### –వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

### – కంటివెలుగు, 58, 59 జిఓల అమలు, ఆరోగ్య మహిళా కేంద్రాలపై సిఎస్ సమీక్ష





**ఖమ్మం, ఏప్రిల్ 1 (మనం బ్యూరో) :** గ్రామాలలో సంపద పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన గొర్రెల పంపిణీ పథకం రెండవ విడత కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి రెండవ విడత గొర్రెల పంపిణీ, కంటి వెలుగు, ఆరోగ్య మహిళా, పట్టణ ప్రాంతాలలో రెండు పడక గదుల నిర్మాణం, 58, 59, 76, 118 ప్రభుత్వ జి.ఓ. ల ప్రకారం చేయవలసిన క్రమబద్ధీకరణ, పోడు భూముల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఉన్న గొల్లకుర్మలకు, యాదవులకు 75% సబ్సీడితో గొర్రెల యూనిట్ పంపిణీ చేయాలని నిర్ణయించిన సీఎం కేసీఆర్ 2017 లో గొర్రెల పంపిణీ పథకం ప్రారంభించారని, రాష్ట్ర వ్యాప్తంగా 7.31 లక్షల మంది లబ్ధిదారులను ఎంపిక చేసి 50 శాతం మొదటి దశలో పంపిణీ పూర్తి చేశామని అన్నారు. ప్రస్తుతం రెండవ విడత గొర్రెల పంపిణీ క్రింద పెండింగ్ లో ఉన్న 3.38 లక్షల మంది గొర్రెల యూనిట్ల పంపిణీ జరుగుతుందని అన్నారు. గొర్రెల యూనిట్ వ్యయాన్ని ప్రభుత్వం రూ. 1.25 లక్షల నుంచి రూ. 1.75 లక్షలకు పెంచిందని, వీటిలో 25 శాతం అంటే 43 వేల 750 రూపాయలు లబ్దిదారుడి వాటా, మిగిలిన ఒక లక్షా 31 వేల 250 రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ విడుదల చేస్తుందని అన్నారు. జిల్లాలో ఉన్న లబ్దిదారులతో అవగాహన సమావేశాలు నిర్వహించి లబ్దిదారుల నుండి వాటా సేకరించాలని మంత్రి తెలిపారు. గొర్రెల కొనుగోలుకు సంబంధించి సమీపంలో ఉన్న మార్కెట్ లను మ్యాపింగ్ చేయడం జరిగిందని, ప్రతి జిల్లా నుంచి సీనియర్ స్థాయి అధికారిని నియమించి గొర్రెలను కోనుగోలు చేయాలని అన్నారు. ప్రతి గొర్రెకు భీమా సౌకర్యం, జియో ట్యాగింగ్ చేయడం జరుగుతుందని, ప్రతి జిల్లాలో వెంటనే గొర్రెల రవాణా కోసం టెండర్లు చేపట్టాలని తెలిపారు. ప్రతి జిల్లాలో గొర్రెల కోనుగోలుకు సంబంధించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని, కలెక్టర్ ల ఆధ్వర్యంలో పకడ్బందీగా అమలు చేయాలని మంత్రి ఆదేశించారు.

అనంతరం కంటి వెలుగు అంశం పై రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా 47 రోజుల్లో 97 లక్షల మంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి 15.65 లక్షల రీడింగ్ 2లో...

# ఫర్నిచర్ మౌలాలి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

## పాల్గొన్న ఎంఎల్ఏ సండ్ర



**సత్తుపల్లి, ఏప్రిల్ 1(మనం న్యూస్) :** సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్ గ్రాండ్ మౌలాలీ ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్ నగర్ లో శనివారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ముస్లీం మతపెద్దలతో కలసి ఇఫ్తార్ విందును లో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా గ్రంధాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మోనార్క్ రఫీ , నలుగురు ముస్లిం పెద్దలు ముస్లిం సోదరులు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

## అర్హులైన గిరిజనులందరికీ ఇళ్లు మంజూరు చేయాలి



**తిరుమలాయపాలెం ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** మండల పరిధిలోని అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు మంజూరు చేయాలని. గిరిజన నేత గూగులోత్ సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గిరిజన నేత గుగులోత్ సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఐదు లక్షలు మంజూరు చేసి అర్హులైన గిరిజనులందరికీ ఇల్లును నిర్మించాలని,రాష్ట్రం వచ్చి 8 ఏళ్లు అయిన గిరిజన గ్రామాలు ఇంకా అభివృద్ధి చెందలేదనీ, కెసిఆర్ ప్రభుత్వం గిరిజనుల ఓట్ల లబ్ధికోసమే పథకాలు అమలు చేసి నిధులుమంజూరు చేయట్లేదనీ, పేరుకే పథకాలు ప్రకటించీ గిరిజనులకు దక్కాల్సిన నీధులను వేరే పథకాలకు నీధులను మళ్లీస్తున్నారనీ, గత3 సంవత్సరాలు నుంచి గిరిజనుల అర్థికాభివృద్దీ కోసం ట్రైకార్ నీధులను ఇంకా మంజూరు చేయలేధనీ,తక్షణమే గిరిజన బంధును అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు చిరుధాన్యాల పై అవగాహన సదస్సు

### ఐసిడిఎస్ సూపర్వైజర్ బక్కమ్మ



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని తేట్టెలపాడు గ్రామం ఒకటవ అంగన్వాడీ కేంద్రం లో ప్రాజెక్టు ఐసిడిఎస్ సూపర్వైజర్ బక్కమ్మ ఆధ్వర్యంలో పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు చిరుధాన్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలు పంటలైన 9 రకాలు జొన్న, సజ్జ, రాగి, కొర్రలు, సామలు, ఆరికలు, వరిగలు, ఊదలు, ఆండు కొర్రలు మానవాళి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. ఈ చిరుధాన్యాలలో పిండిపదార్థాలు, మాంస కృత్తులు, ఇనుపధాతువు, కాల్షియం అనేక పోషక స్థాయిలు ఉంటాయని తెలిపారు. ఈ చిరుధాన్యాలు శరీరానికి శక్తిని, రక్తపుష్టిని అంది స్తాయని తెలిపారు. చిరుధాన్యాలతో పిండి వంటలు తయారు చేసి ప్రతినిధులకు, విద్యార్థులకు గ్రామ పెద్దలకు పెట్టి వాటి రుచులగురించి అడిగి తెలుసుకున్నరు. పిల్లల తల్లులు వారి ఇంట్లో చిరుధాన్యాలతో వంటలు వండుకొచ్చి వారి పిల్లలకు పెట్టారు. ఈ కార్యక్రమంలో ఏ డబ్ల్యు టి మంగతాయమ్మ, ఏ డబ్ల్యు హెచ్ దొరిపల్లి వీరమ్మ, యుపిఎస్ హెచ్ఎం ఉపేందర్, ఉపాధ్యాయులు విజయలక్ష్మి,వీరభద్రం, ఏఎన్ఎం ధనమ్మ, ఆశ వర్కర్లు రజిత, నరసమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థినిపై కుక్కలు దాడి

### గాయాలతో ఆసుపత్రిలో చేరిక...



**కొణిజర్ల ఏప్రిల్ 1 (మనం న్యూస్ ):** పాఠశాల విద్యార్థినిపై కుక్కలు దాడీ చేసిన ఘటన శనివారం పెద్దగోపతి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్ళితే పెద్దగోపతిలో జక్కుల శ్రీను కుమార్తె,జక్కుల జీవన పాఠశాలకి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో మూడు కుక్కలు కలిసి దాడీ చేయడంతో చిన్నారికి విపరీతమైన గాయాలు కావడంతో తల్లిదండ్రులు హుటాహుటిన హాస్పిటల్ కి తరలించి చికిచ్చ అందించినారు.ఇటీవలే కొద్ది రోజులక్రితం అదే గ్రామానికి చెందిన మరొక చిన్నారిని కుక్కలు గాయపరచడం గమనార్హం. ఇలా వరుస సంఘటనలు చోటు చేసుకోవడంతో పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందుతూ సమస్య పై సంబంధిత అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది స్పందించి చొరవ తీసుకొని కుక్కల సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి పిల్లలను కుక్కలు బారినుండి కాపాడాలని, పలువురు నాయకులు, గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.



## షాదీఖానా మరమ్మతులకు నిధులివ్వాలి

**కారేపల్లి, ఏప్రిల్1 (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని ముస్లిం షాదీ ఖానా మరమ్మతులకు నిధులు కేటాయించాలని జామే మసీదు కమిటీ మండల అధ్యక్షుడు ఎస్కే గౌసుద్దీన్ కోరారు. కారేపల్లి మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 4 వేల మంది ముస్లిం జనాభా ఉన్నారని , మూడేళ్ల క్రితం ప్రారంభమైన ఈ షాదిఖానా భవనానికి సరైన గోడ, డైనింగ్ హాల్, కిచెన్ రూమ్ లో కరెంట్ మీటర్ కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా పట్టించు కొని, ఈ భవనం మరమ్మతులకు నిధులు కేటాయించ డంతో పాటు షాదిఖానా భవనంలోని సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.

# సంపద పెంచే దిశగా....

(మొదటి పేజీ తరువాయి)

కళ్ళద్దాలను పంపిణీ చేశామని, 12.18 లక్షల ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలను ఆర్డర్ చేయగా, జిల్లాలకు 7.4 లక్షల పైగా ప్రిస్క్రిప్షన్ కళ్ళద్దాలు చేరాయని సీఎస్ తెలిపారు. జిల్లాలకు చేరిన ప్రిస్క్రిప్షన్ కళ్లద్దాలు త్వరితగతిన లబ్దిదారులకు వారి ఇంటి వద్ద అందించే విధంగా కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఎస్ సూచించారు. కంటి వెలుగు శిబిరాల నాణ్యత నిరంతరం పరిశీలించాలని, జిల్లాలో ఉన్న క్వాలిటీ కంట్రోల్ బృందాలు విస్తృతంగా పర్యటించాలని అన్నారు.

మహిళా దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన ఆరోగ్య మహిళ కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 22 వేల 333 మహిళలు పరీక్షలు నిర్వహించి 1132 మంది తదుపరి చికిత్స కోసం రిఫర్ చేయడం జరిగిందని తెలిపారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం పై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలని, రిఫరల్ ఆసుపత్రిలో అవసరమైన వసతులు కల్పిస్తున్నామని, మహిళలకు పూర్తి చికిత్స ప్రాధాన్యతతో ఉచితంగా అందిస్తామని అన్నారు.

ఆరోగ్య మహిళా కేంద్రాల ద్వారా 8 విభాగాల్లో 57 రకాల పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళలకు ఆరోగ్యం మెరుగు పడే అవకాశం ఉందని, జిల్లాలో మెప్మా, మహిళా సంఘాలు, ఏఎన్ఎం,ఆశా లో ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని, భవిష్యత్తులో మరిన్ని పి.హెచ్.సి లలో ఆరోగ్య మహిళా కేంద్రాల ఏర్పాటు చేస్తామని అన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు ఇంటి పట్టాల పంపిణీ కోసం సేకరించి ఖాళీగా ఉన్న భూముల వివరాలను నూతనంగా రూపోందించిన పోర్టల్ లో నమోదు చేయాలని, ఈ పోర్టల్ లో నూతన ఎంట్రీ లు, ఎడిట్, కన్ఫర్మేషన్ విభాగాలు ఉన్నాయని, తహసీల్దార్ లు నమోదు చేసిన వివరాలు ఆర్డిఓ ధృవీకరించాలని, ఈ ప్రక్రియ మూడు రోజులలో పూర్తి చేయాలని తెలిపారు.

భూముల క్రమబద్ధీకరణ అంశానికి సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల సంఖ్య 58, 59, 76, 118 లకు సంబంధించి పురోగతి పై సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వు 58 సంబంధించి పెండింగ్ పట్టాల పంపిణీ వారం రోజులో పూర్తి చేయాలని, ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 59 కు సంబంధించి క్రమబద్ధికరణ రుసుము వసూలు పై శ్రద్ధ వహించాలని త్వరితగతిన రుసుం వసూలు పూర్తి చేసి పట్టాలు పంపిణీ చేయాలని పేర్కొన్నారు.

ప్రభుత్వం ఉత్తర్వు సంఖ్య 58,59 కింద దరఖాస్తు చేసుకునేందుకు మరో అవకాశం కల్పించాయని, కటాఫ్ తేదీ 2020 జూన్ 02 వరకు పొడగించి ఏప్రిల్ 30 వరకు దరఖాస్తుల స్వీకరణ గడువు ఉందని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 58, 59 లో తిరస్కరణ కు గురైన దరఖాస్తులు మరో సారి రివ్యూ చేసుకోని నూతన నిబంధనల ప్రకారం అర్హత సాధించే వారికి సమాచారం అందించాలని తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్దిదారుల కేటాయింపులో మంచి పురోగతి ఉందని సీఎస్ అభినందించారు. ఏప్రిల్ 15 నాటికి లబ్దిదారుల వివరాలను ఆన్ లైన్ నమోదు పూర్తి చేయాలని అన్నారు.

ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, అదనపు కలెక్టర్ లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అసిస్టెంట్ శిక్షణ కలెక్టర్ రాధికా గుప్తా, జిల్లా రెవిన్యూ అధికారి అర్. శిరీష, జాయింట్ డైరెక్టర్, పశు సంవర్ధక శాఖ వేణు మనోహర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. బి. మాలతీ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. వెంకటేశ్వర్లు, ఖమ్మం, కల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారులు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కె. శ్రీరామ్, వైరా, మధిర మున్సిపల్ కమీషనర్ లు అనిత, రమాదేవి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ కు తీవ్ర గాయాలు

**కొణిజర్ల ఏప్రిల్ 1 (మనం న్యూస్):** రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ కు తీవ్రగాయాలైన సంఘటన కొనిజర్ల మండలం ఎన్ఎస్పి కెనాల్ వద్ద శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఏలూరు జిల్లా పెద్ద వీగి మండలం వేగువాడ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ తమ్మిశెట్టి వెంకన్న కొబ్బరి బోండాల లోడుతో కరీంనగర్ వెళ్లి దిగుమతి చేసి తిరుగు ప్రయాణంలో ఎన్ఎస్పి కెనాల్ వద్ద ఆగి కాళ్లు చేతులు శుభ్రం చేసుకుని రోడ్డు పక్కన నిలుచున్నాడు. ఈ క్రమంలో ఖమ్మం నుండి తల్లాడవైపు కూరగాయల లోడుతో వెళ్తున్న టాటా ఏసీ వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన నిల్చొని ఉన్నన్న వెంకన్నను ఒక్కసారిగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వెంకన్నకు కాలు విరిగి తీవ్ర గాయాలు అవడంతో వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి క్షతగాత్రుని ఆటోలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన టాటా ఏసీ వాహనం డ్రైవర్ గద్దె ఉమామహేశ్వరరావు పై క్షతగాత్రుని భార్య ఝాన్సీ, బాబాయి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ జె శంకర్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## డాక్టర్ కావ్య చందు యాలముడికి ప్రశంసా పత్రం

**ఖమ్మం, ఏప్రిల్ 1 (మనం న్యూస్)** : ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా జరిగిన డయాబెటిస్, హెచ్ బి ఏ సి ల పైన జరిగిన పరిశోధన కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాలు నుండి ఖమ్మం కావ్య హాస్పిటల్ కు చెందిన సీఈవో డాక్టర్ కావ్య చంద్ యలముడి ప్రశంస పత్రం అందుకున్నారు . తొలి మహిళా ఫిజీషియన్ , మహిళ ఎండోక్రోనాలజీస్ కు లిసిస్టర్ డయాబెటిస్ ఇనిస్ట్యూట్ , లిసిస్టర్ వీకే నుండి ఈ ప్రశంసా పత్రం అందుకోవడం అభినందియమని హాస్పిటల్ మేనేజ్మెంట్ రవీంద్ర యలముడి , ప్రసూన పారుపల్లి అన్నారు. సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు .



# 'పది' పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**– జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ**



**ఏన్కూరు, ఏప్రిల్ 1 (మనం న్యూస్):** పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ ఆదేశించారు. శనివారం మండల పరిధిలోని ఏన్కూరు, తిమ్మారావుపేట గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 3 నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు సంబంధించి పాఠశాలల హెచ్ఎంలకు పలు సూచనలు చేశారు. పరీక్ష కేంద్రాల్లోని త్రాగునీరు, గదుల వెలుతురు, లైట్లు వంటి వసతులను పరిశీలించారు. విద్యార్థులకు ఏ విధమైన ఇబ్బంది, అసౌకర్యాలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు ఉన్నాయని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏన్కూరులో 239 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిమ్మారావుపేటలో 75 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలో అన్ని వసతులు ఉండేవిధంగా చూడాలని, పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఎంఈఓ దుగ్గిరాల జయరాజుకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఏ.శైలా, ఎగ్జామ్ చీఫ్ గౌస్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ రామకృష్ణ, సిఆర్పి కృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులు, 10 కేజీల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయాలి

**– పీవైఎల్ డిమాండ్**




**ఇల్లందు, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** ఇల్లందు ప్రగతిశీల యువజన సంఘం( పివైఎల్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ వాసం బుచ్చిరాజు అధ్యక్షతన ఇల్లందు ఎల్లన్న విజ్ఞాన భవన్లో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి కె ప్రదీప్ ప్రత్యేక అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న రేషన్ షాపుల ద్వారా ప్రజలకు కనీసం 12 రకాల నిత్యావసర సరుకులు,10 కేజీల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ, ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారని వారు నిందించారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం బియ్యం మాత్రమే 5 కేజీలు పంపిణీ చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం 5 కేజీలు, కేంద్ర ప్రభుత్వం 5 కేజీలు మొత్తం 10 కేజీలు నాణ్యమైన సన్న బియ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు వంట నూనె, కంది పప్పు, పెసర పప్పు, గోధుమ పిండి, పంచదార, టీ పొడి, ఉప్పు, పసుపు, కారం, చింతపండు, పల్లీలు, సబ్బులను ప్రజా పంపిణీ వ్యవస్థ (రేషన్ షాపులు) ద్వారా పేద మధ్య తరగతి ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు.గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి, సబ్సిడీ కూడా ఎత్తేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఇది కార్పొరేట్ల అనుకూల నిర్ణయమేనని ఆక్రోషం వ్యక్తం చేశారు. ప్రజలను నిలువు దోపిడీ చేసి, కార్పొరేట్లకి దోచి పెట్టడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులు, పది కిలోల సన్న బియ్యం, సబ్సిడీపై వంట గ్యాస్ పంపిణీ చేయాలని, అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 1 నుంచి 15 వరకు గ్రామాలలో నగరాలలో ప్రజాభిప్రాయం సేకరిస్తామని దీనికి ప్రజలందరూ సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు వాసం బుచ్చిరాజు, కార్యదర్శి వాంకుడోత్ అజయ్, జిల్లా కమిటీ సభ్యులు ఈసం కృష్ణ, యనగంటి గణేష్, ధరావతు దేవా, గంగాధరి భాస్కర్, కొర్సా రామకృష్ణ, ఇస్లావత్ కోటేష్, కుంజ అర్జున్ రావు, బండారి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసానికి మరేది సాటిరాదు

**– మహ్మద్ అబ్దుల్ ఖవీ**

**ఖమ్మం, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** ఆధ్యాత్మిక ఆనందానికి, ఆరోగ్య జీవనానికి రంజాన్ అద్భుత మాసమని, దీనికి సాటి మరొకటి లేదని తెలంగాణ రాష్ట్ర దీని మదర్సాల సలహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ ఖవీ అన్నారు. రంజాన్ నెలలో చేసే పుణ్య కార్యాలు.. సోదర భావం.. ఉపవాసాలు.. ఆహార నియమాలు పూర్తిగా అలవర్చుకోవడం ద్వారా మనిషి సంపూర్ణ జీవితాన్ని ఆస్వాదించగలుగుతాడని అభిప్రాయపడ్డారు. నగర శివారు గొల్లగూడెంలోని ఇదారా తాలీముల్ ఇస్లాం మదర్సాలో శనివారం ఖత్మే ఖురాన్ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి అబ్దుల్ ఖవీ ముఖ్య అతిథిగా హాజరై, ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. రంజాన్ మాసంలో చేసే ప్రతి దైవ కార్యానికి ఏడు రెట్ల పుణ్య ఫలం లభిస్తుందని, ఇంతటి మహత్తర మాసాన్ని నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. పేద, ధనికులు, స్వల్ప కాలిక రోగులు సాకులు చూపి ఉపవాసాలను నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. యువకులు నిష్ట తో నమాజ్, ప్రార్థనల్లో భాగస్వాములు కావాలని, చెడు వ్యసనాలకు చరమగీతం పాడాలని హితబోధ చేశారు. సమస్త మానవాళి కోసం అవతరించిన పవిత్ర గ్రంథం ఖురాన్ చదవడం.. వినడం.. నేర్చుకోవడానికి సమయం కేటాయించాలని కోరారు. ముస్లింలు అధికంగా నివాసముండే ప్రాంతాల్లో మొహల్లా కమిటీలు ఏర్పాటు చేసి, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు కొనసాగించాలని మహ్మద్ అబ్దుల్ ఖవీ సూచించారు. ఆయన ఆధ్యాత్మిక ప్రసంగం వినడం కోసం నగర ముస్లింలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమం అర్ధరాత్రి దాటే దాకా కొనసాగి.. ఆయన చేసిన దువాతో ముగించారు. ఈ సందర్భంగా అబ్దుల్ ఖవీ ని తాలీముల్ ఇస్లాం మదర్సా ట్రస్టు సభ్యులు, నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మదర్సా కరస్పాండెంట్ ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ ఖాన్ ఖాస్మీ, ముఫ్తీ జలాలుద్దీన్ లు పాల్గొన్నారు.



## కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం అందజేత



**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 1 (మనం న్యూస్):** శనివారం ఎన్టీఆర్ నగర్ కి చెందిన షేక్ నాజీమా తండ్రి పేరు లాలా మహమ్మద్, గత కొన్ని సంవత్సరాలుగా కిడ్నీ ప్రాబ్లం తో బాధపడుతుండగా, సంద్రు ప్రమోద్ విషయం తెలుసుకొని కొంత నగదు సేకరించి సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ చేతుల మీదుగా ఆ కుటుంబానికి 35,200ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు చాంద్ పాషా ,నడ్డి ఆనందరావు, తడికమళ్ళ ప్రకాశరావు రఘు, అద్దంకి అనిల్, జిన్నీ, పూజల రవి, మదీనా పాషా, జానీ, సాయి పూజిత శీను, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి వితరణ

**– లయన్స్ క్లబ్ మణుగూరు భాధ్యతయుత సేవా కార్యక్రమం**



**మణుగూరు, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** మణుగూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న విద్యార్ధినీ విద్యార్థులు ( 110 ) పరీక్షా సామగ్రి అంద జేశారు లయన్స్ క్లబ్ మణుగూరు ప్రెసిడెంట్ దండా. రాధా కృష్ణ అధ్యక్షతన మణుగూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న 110 గురు విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించాలి అనే ఉద్దేశ్యంతో ఎస్ఎస్సి బోర్డ్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని పరీక్ష ప్యాడ్, స్కేల్, పెన్సిల్, ఎరేజర్ (రబ్బర్) అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ మణుగూరు ప్రెసిడెంట్ రాధాకృష్ణ , లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు పిళ్ళారిసెట్టి. హరిబాబు మాట్లాడుతూ ప్రతీ ఒక్క విద్యార్ధి కష్టపడి కాకుండా ఇష్ట పడి చదివి.. ఇన్నాళ్ళు చదివిన పుస్తక జ్ఞానం ను.. పేపర్ పై పద్ధతి ప్రకారం వ్రాయాలని మంచి మార్కులు సాధించి మీకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుల తల్లి తండ్రుల పేరు నిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమం నందు స్కూల్ హెడ్ మాస్టర్ పటేల్ లక్ష్మీ నారాయణ , పాస్ట్ రీజియన్ చైర్మన్ గాజుల రమేశ్ కుమార్ లయన్స్ క్లబ్ మణుగూరు సెక్రటరీ భూక్యా తార , కోశాధికారి వల్లభనేని. నాగేశ్వర రావు పాల్గొన్నారు.

## టాస్క్ ఆధ్వర్యంలో ఇస్రోను సందర్శించిన ఎస్.బి. ఐ.టి విద్యార్థులు




**ఖమ్మం, ఏప్రిల్ 1 మనం న్యూస్) :** విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేందుకు టాస్క్ ఆధ్వర్యంలో 50 మంది ఎస్.బి. ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల ఈ.సి.ఈ.ఫైనల్ ఈయర్ విద్యార్థులు హైదరాబాద్ లోని జీడిమెట్ల లో గల ఇస్రో ను సందర్శించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.ఈ క్షేత్ర స్థాయి సందర్శనలో సైంటిస్టు డా.ఆర్. శ్రీనివాసరావు విద్యార్థుల కు రాకెట్ల పనితీరు తో పాటు అంతరిక్షం లో ఉపగ్రహాలు,వాటి ఆవిర్భావొ,పనితీరు తో పాటుపలు సాంకేతికపరమైన అంశాలపై అవగాహన పెంపొందించినట్లు ఆయన తెలిపారు.అదేవిదంగా రాకెట్ ప్రయాణం చేసే సందర్భంలో వాతావరణంలో వున్న అనుకూల,ప్రతికూల అంశాలను ఎలా ఎదుర్కోవాలి అన్న అంశం పై కూడా వివరించడం తో పాటు, విద్యార్థులకు వున్న పరిజ్ఞానాన్ని పలు రకాల ప్రశ్నలతో రాబట్టారాన్నారు. ఈ సందర్భం గా ఆయన విద్యార్థులకు పూర్తి స్థాయి అవగాహన కల్పించారన్నారు. కళాశాల సెక్రెటరీఅండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల నైపుణ్యం ఎంతగానో పెంపొందుతుందన్నారు. భవిష్యత్ లో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామన్నారు. ప్రిన్సిపాల్ డా.జి.రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఈ అవకాశాన్ని కల్పించిన టాస్క్ ఖమ్మం,కొత్తగూడెం జిల్లాల రీజినల్ మేనేజర్ పూసల దినేష్,విద్యార్థులకు అవగాహన కల్పించి న ఇస్రో శాస్త్ర వేత్త శ్రీనివాస రావు కు కృతజ్ఞత లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాస రావు, అకడమిక్ డైరెక్టర్లు ఎ వివి శివ ప్రసాద్,జి. ప్రవీణ్ కుమార్,డా.జి.సుభాష్ చందర్, డా.జె.రవీందర్ బాబు,టి.పి. ఒ.లు ఎన్.సవిత,ఎ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## గూడ్స్ రైలు ప్రమాదంలో వృద్ధుడికి తీవ్ర గాయాలు



**మధిర, ఏప్రిల్ 1 (మనం న్యూస్):** ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ సమీపంలో ట్రాక్ దాటేందుకు ఆగి ఉన్న గూడ్స్ రైలు కింద దూరిన వృద్ధుడు. అదే సమయంలో గూడ్స్ కదలడంతో ట్రైన్ కింద వృద్ధుడు కదలకుండా ఉండడంతో గమనించిన స్టేషన్లో ఉన్న జనాలు కేకలు వేయడంతో ట్రైన్ ఆపినా లోక పైలట్ ప్రాణాపాయ స్థితి నుండి వృద్ధుడు బయటపడ్డారు. ఎన్టీఆర్ జిల్లా పరిటాల గ్రామానికి చెందిన రైతు ఆకుల పెద్దబాబు (56) గూడ్స్ రైలు ఢీకొనడంతో గూడ్స్ రైలు కింద పడి వ్యక్తికి తీవ్ర గాయాలయి ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డాడు. వ్యక్తిని హుటాహుటిగా మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వ్యక్తి యొక్క ఎడమ చేయి తీవ్ర గాయం కావడంతో అత్యవసర చికిత్స కొరకు విజయవాడ తరలించారు.

# సింగరేణి జెవిఆర్ ఓసి  లక్ష్యాలను అధిగమించాం

**– గత సం. 2022–2023 సింగరేణి జేవిఆర్‌ఓసి లక్ష్యాలను చేరుకుంది**
**– సింగరేణి ఉద్యోగుల సౌకర్యార్థం కిష్టారం ప్రాంతంలో 55 ఎకరాలలో 80 కోట్ల నిర్మాణం చేపడతాం**
**– సత్తుపల్లి జేవిఆర్ ఓసి పరిధిలోని సింగరేణి నుంచి డెవలప్మెంట్ నిధులు డిఎంఎఫ్టి రూ. 60 కోట్లు అభివృద్ధికి అందజేశారు**
**– సత్తుపల్లి పరిసర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం సింగరేణి హాస్పిటల్ నిర్మాణం, సింగరేణి మెడికల్ క్యాంపులు పెంచుతాం**
**– లారీ యాజమాన్యాలకు 7 లక్షల టన్నులు రవాణా సౌకర్యం కల్పించాం**
**– సింగరేణి ప్రభావిత ప్రాంతం వెంగళరావు నగర్‌లో 120 ఇల్లలు మరమ్మత్తులు పూర్తి చేశాం**
**– సింగరేణి జిఎం రమేష్**

**సత్తుపల్లి, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :**
సత్తుపల్లి  పరిధిలోని జే వి ఆర్ ఓ సి గత సం‘  2022–2023. లక్ష్యాలను చేరుకున్నట్లు, సత్తుపల్లి జేవిఆర్‌ఓసి 100 లక్షల టన్నులు, కిష్టారం బోసి 20 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకున్నామని సింగరేణి జిఎం జక్కం రమేష్ తెలిపారు, పట్టణ పరిధిలోని స్థానిక సింగరేణి  కాలరీస్ గెస్ట్ హౌస్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత సంవత్సర లక్ష్యాలను పూర్తి చేశామని, సింగరేణి వచ్చే ఏడాది 2023–2024. కు జేవిఆర్‌ఓసికి 100 లక్షల టన్నులక్ష్యంగా, కిష్టారం ఓసి కి 20 లక్షల టన్నుల ఉత్పత్తిని టార్గెట్ గా ఇచ్చారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు, సింగరేణి ఓసీ పరిసర ప్రాంతాలలో డెవలప్మెంట్ నిధులు కింద ఇప్పటికే 60 కోట్ల రూపాయల కేటాయించామని, రేజర్ల రోడ్డు నిర్మాణం కోసం 20 కోట్ల రూపాయలు ఆర్ అండ్ బి శాఖకు అందించామని ఆరునెలల వ్యాధిలో ఇది పూర్తి చేస్తామని, సింగరేణి ఉద్యోగుల సౌకర్యార్థం కిష్టారం పరిసర ప్రాంతాలలో 55 ఎకరాలలో 80 కోటర్సుల నిర్మాణం చేపడతామని, సత్తుపల్లి పరిసర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం సింగరేణి హాస్పిటల్ నిర్మాణం చేపడతామని పరిసర ప్రాంత ప్రజలకు మరిన్ని క్యాంపులను అందజేసామన్నారు, కిష్టారం ఓసి లో జి 8, జి 9 గ్రేడ్ బొగ్గు ఉత్పత్తి  13 లక్షల టన్నులు లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు, సింగరేణి ప్రభావిత ప్రాంతమైన వెంగళరావు నగర్ కాలనీ ఇల్లు మరమ్మత్తులను ఇప్పటికే 120 ఇళ్ళు పూర్తి చేసామని, త్వరలో కిష్టారం ఎన్టీఆర్ నగర్ దెబ్బతిన్న ఇళ్లకు మరమ్మతులు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు, సింగరేణి ప్రభావిత ప్రాంతమైన




కిష్టారంలో లారీ యజమానుల కోరిక మేరకు 7 లక్షల టన్నులు రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు, ఇప్పటికే సింగ రేణి రైల్వే నిర్మాణం పూర్తి చేసామని, ఇదే లక్ష్యాలతో వచ్చే ఏడాది మరింత అభివృద్ధి సాధిస్తామని, సత్తుపల్లి పరిసర ప్రాంత అభివృద్ధికి మరికొన్ని మరింత నిధుల అందజేస్తామని ఆయన తెలిపారు, అనంతరం లక్ష్యాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉద్యోగులందరికీ సీట్ల పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సింగరేణి జేవిఆర్ఓ సి పిఓ వెంకటాచారి, కిష్టారం ఓసి పిఓ, నరసింహారావు,ఓసి  వెల్ఫేర్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, ప్రభుదాస్, పలువురు వివిధభాగాల ఇంజనీర్లు ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**దమ్మపేట, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలలో పనిచేస్తున్న కాంటాక్ట్ ఉపాధ్యాయులు 12 నెలల పరిధిలో పెంచుతూ వేతనాలు విడుదల చేసిన సందర్భంగా ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంటాక్ట్ ఉపాధ్యాయులు శనివారం అంకంపాలెం పెద్ద గొల్లగూడెం భీముడు గూడెం చీపురుగూడెం పార్కెలగండి అశ్వరావుపేట అనంతరం కాంటాక్ట్ ఉద్యోగులు సీఎం కేసీఆర్ గిరిజన విద్యాశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ చిత్రపటాలకు  పాలాభిషేకం చేసి మిఠాయిలు ఒకరికి ఒకరు పంచుకున్నారు అనంతరం సిఆర్టి నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పుడు 5000 జీతానికి పనిచేశామని తెలంగాణ వచ్చిన వెంటనే మన సీఎం కేసీఆర్ కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలను పెంచి ఆదుకున్నారని అదేవిధంగా 12 నెలల జీతభత్యం కావాలని కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్న పిఆర్టియు ఆధ్వర్యంలో ఈరోజు సహకారమైందని 12 నెలల జీతభత్యాన్ని పని దినాలను పెంచిన సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు తెలుపుతూ రానున్న కాలంలో ఇదే ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో టి



వెంకటేశ్వర్లు. కే రాంబాబు. బి నాగేశ్వరావు. ఎన్ .కిషన్, బి రవి ఈ బాలకృష్ణ చందర్ వెంకటేశ్వర్లు కే ముత్యాలరావు వి పాంచాలి పి సునీత పుష్పలత రజిని భారతి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# విద్య కమిటీ చైర్మన్‌ను పరామర్శించిన పాఠశాల ఉపాధ్యాయులు

**బోనకల్, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :**
మండలంలో గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన ప్రాథమిక పాఠశాల విద్య కమిటీ చైర్మన్ ఎస్.కె మౌలాలి అలియాస్( వెంకయ్యకు) అతను వెన్నుపూస దెబ్బ తినడం వల్ల రెండు కాళ్లు పనిచేయకపోవడంతో వారి కుటుంబం ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్న సమయంలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి కోటయ్య, ఉపాధ్యాయులు బి వెంకటేశ్వర్లు, బివి ఇబ్రహీం, మోహన్ రావు, పుల్లారావు, తో కలిసి అనారోగ్యంతో బాధపడుతున్న మౌలాలిని పరామర్శించారు అనంతరం ఎస్ఎంసి చైర్మన్ కు రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జి కోటయ్య మాట్లాడుతూ తమ పాఠశాల అభివృద్ధి కార్యక్రమంలో చాలా ఉత్సాహవంతంగా చురుగ్గా పాల్గొనేవారిని మౌలాలి త్వరగా కోలుకోవాలని సహజీవన విధానంలోకి రావాలని వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ కారంగుల లక్ష్మణ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లల మర్రి శివ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా యామాల

**– పలువురి అభినందనలు..**

**వైరా, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :**
సిపిఐ వైరా మండల కార్యదర్శి హేమాల గోపాలరావు దళిత హక్కుల పోరాట సమితి కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. శుక్రవారం హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ లో జరిగిన రాష్ట్ర డిఎస్పిఎస్ ప్రథమ మహా సభలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్  రాజ్యాంగ పరిరక్షణకు దళితుల హక్కులకై పోరాటాలు చేస్తామని అన్నారు కేంద్రంలో మోడీ ప్రభుత్వం దళితుల వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని ప్రైవేటు ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు గోపాలరావును అభినందించినారు వీరితోపాటు గారపాటి అశోక్ ముటకొండ, గంజి బోయిన తిరుమలయ్య పలువురు గోపాలరావు అభినందించారు.




## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**మధిర, ఏప్రిల్ 1 (మనం న్యూస్):** ఏప్రిల్ మూడవ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని  మధిర మండల విద్యాశాఖ అధికారి శ్రీ వై ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధిర మండలంలో ఐదు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలుగు నుంచి 290 ఇంగ్లీష్ మీడియం నుంచి 747 మంది విద్యార్థులు మొత్తంగా 1037 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుతున్నారు తెలిపారు. మొత్తం ఐదు పరీక్ష కేంద్రంలో ఫర్నిచర్, విద్యుత్తు, మంచినీరు, టాయిలెట్స్, పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.



## ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు కవి రామయ్యకు ఆహ్వానం

**ఖమ్మం, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :**
శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో చైర్మన్ శ్రీ కత్తిమండ  ప్రతాప్ సారథ్యంలో ఏప్రిల్ 9,10 తేదీలలో నిర్వహించే తిరుపతి జిల్లా మహతి ఆడిటోరియంలో  48 గంటల పాటు నిర్వహించే ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మో త్సవాల్లో పాల్గొనటకు కవి రచయిత విశ్లేషకుడు ఉపాధ్యాయుడు కొంపెల్లి రామయ్య కు ఆ సంస్థ నిర్వాహకులు ఆహ్వాన పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ కవితోత్సవం,సాహిత్య సదస్సులు, కళా ప్రదర్శనలు,పుస్తక ఆవిష్కరణలు తదితర సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు ద్వారా ప్రపంచ సాహిత్యం మరియు కళారంగం చరిత్రలో ఈ కార్యక్రమం పలు వరల్ రికార్డులను సొంతం చేసుకోనుందని  కవి రామయ్య  తెలియ చేసారు.ఈ సందర్భంగా కవి మిత్రులు , పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.



## బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించే సభా ప్రాంగణాన్ని పరిశీలించిన  మండల అధ్యక్షులు సుధాకర్

**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 1 (మనం న్యూస్ ):**
మండల పరిధిలోని పెంట్లం గ్రామంలో ఈనెల 6 వ తేదీన నిర్వహించే బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సభా ప్రాంగణాన్ని శనివారం మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సభకు వచ్చేటువంటి బిఆర్ఎస్ నాయకులకు ,కార్యకర్తలు,అభిమానులకు ఎటువంటి ఆటంకాలు,ఇబ్బందులు గురికాకుండా అన్ని సౌకర్యాలు ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సవలం రాణి,భూపతి నరసింహారావు,మామిల్లపల్లి లక్ష్మణరావు,భారత రాంబాబు,జంగల ఉమామహేశ్వరరావు,చల్లా రాంబాబు,బన్నే వెంకటేశ్వర్లు,భత్తుల వెంకన్న,గౌర వెంకటకృష్ణ,నల్లబెల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ కుటుంబంపై మోడీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు

## – రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం అప్రజాస్వామీకం

**మధిర, ఏప్రిల్ 1 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయటం హేయమైన చర్య అని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సురంశెట్టి కిషోర్, మండల కాంగ్రెస్ ఇంచార్జ్ పెంద్ర అంజయ్య,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిరియాల రమణ గుప్తా అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయటాన్ని నిరసిస్తూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ,టిపిసిసి అధ్యక్షుడు యనముల రేవంత్ రెడ్డి,శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క పిలుపు మేరకు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నెలరోజులపాటు ఇంటింటి ప్రచారం చేపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయాల్లో కక్షపూరిత వాతావరణాన్ని సృష్టిస్తుందని విమర్శించారు. హైకోర్టుకి పోయే అవకాశం ఉన్న కూడా రాత్రికి రాత్రి అనర్హత వేటు వేయటం దుర్మార్గం అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన చరిత్ర ఉన్న గాంధీ కుటుంబంపై కక్షపూరితంగా ప్రధానమంత్రి మోడీ వ్యవహరించడం దిగుజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. గాంధీ కుటుంబం కాంగ్రెస్ పార్టీ కోసం దేశం కోసం అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. కక్ష పూర్వకంగా వ్యవహరిస్తున్న బీజేపీ పార్టీకి వచ్చే ఎన్నికల్లో దేశ ప్రజలే ఓటుతో తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దారా బాలరాజు, మధిర నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మండల



యూత్ అధ్యక్షుడు అదంకి రవికుమార్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బాణావత్ వెంకట రమణ నాయక్, సోషల్ మీడియా మధిర నియోజకవర్గం ఇంఛార్జి షేక్ జహంగీర్,మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, నిడమానూరి వంశీ, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంపా వెంకటేశ్వర రెడ్డి, సొసైటీ డైరెక్టర్ పత్తేపరపు సంగయ్య,మండల సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శీను, మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్ర ఉద్దండయ్య ,పట్టణ కాంగ్రెస్ నాయకులు మాగం ప్రసాద్, కోటా డేవిడ్, మోదుకు బాబు, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే పన్నా ప్రముఖ్ పాత్ర కీలకం

## – ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు

కల్లూరు, ఏప్రిల్ 1 (మనం న్యూస్): భారతదేశంలో 18 రాష్టాల్లో బీజేపీ అధికారంలో ఉందంటే ఆయా రాష్టాల్లో బూత్ స్థాయి కమిటీలు పన్నా ప్రముఖ్ ల పాత్ర ముఖ్య భూమిక పోషించిందని అదేవిదానాన్ని ఇప్పుడు తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయటానికి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపు మేరకు సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలం చిన్నకోరుకోండి గ్రామంలోని ప్రతి బూత్ లో కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు తెలిపారు. ఈ సందర్భంగా బూత్ స్వశక్తికరణ అభియాన్ బూత్ స్థాయిలో పని విభజన చేస్తూ, ప్రతి బూత్ లో బూత్ అధ్యక్షుడు,కార్యదర్శి,ప్రధాని ప్రతినెలా నిర్వహించే మన్ కి బాత్ ప్రముఖ్ కార్యక్రమం, ప్రముఖ్,కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడానికి వాట్స్ అప్ గ్రూప్ ప్రముఖ్ , కేంద్ర ప్రభుత్వ పథకాలు పొందిన వారిని ఎప్పటికప్పుడు కలుసుకుంటూ వారికి ఇంకా ఏమైనా కొత్త పథకాలను చేరవేయడానికి లాభార్ధి ప్రముఖ్, మహిలందరిని ఒక గ్రూప్ గా జమచేసి వారికి స్మాల్ స్కెల్ ఇండస్టీ కింద లొనులు ఇప్పిస్తూ ,ఆర్ధికంగా వారిని నిలదొక్కుకునేలా చేయటానికి మహిళా ప్రముఖ్,యువకులలో దేశభక్తిని



నింపుతూ పార్టీ కార్యక్రమాలవైపు ఆకర్షితులను చేయటానికి యువ ప్రముఖ్,ఇలా అన్నీ విభాగాల్లో ప్రజలను భాగస్వాములను చేసే విదంగా బీజేపీ శ్రేణులు పని చేస్తున్నారని నంబూరి తెలిపారు.పార్టీని ప్రతీ గడపకు తీసుకెళ్లి ఎప్పుడు ఎన్నికలు జరిగినా ప్రజలు బీజేపీకి ఓటు వేసి బీజేపీని అధికారంలోకి తెచ్చేవిధంగా ప్రజలు వున్నారని నంబూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు ఈవూరి నాగేశ్వర్రావు, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి అమ్మనమంచి కృష్ణ మోహన్,కిసాన్ మోర్చా మండల కార్యదర్శి వడ్లమూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టంపై సమగ్ర నివేదికలివ్వండి

## – అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ –2600 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 1 (మనం ప్రతినిధి) :** అకాల వర్షాలు , గాలి దుమారాల వల్ల దెబ్బతిన్న పంటలపై సమగ్ర నివేదికలు అందచేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ వ్యవసాయ , ఉద్యాన అధికారులను ఆదేశించారు . శనివారం ఉదయం వరదల వల్ల జరిగిన పంట నష్టం గణన ప్రక్రియపై వ్యవసాయ , ఉద్యాన అధికారులతో క్యాంపు కార్యాలయం నుండి టెలి కాన్ఫరెన్సు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 16 నుండి 21 వ తేదీలలో వచ్చిన అకాల వర్షాలు , గాలి దుమారాల వల్ల పంట దెబ్బతిన్న రైతులకు పరిహారం అందించేందుకు చేపడుతున్న గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని చెప్పారు . పంట నష్టపోయిన ప్రతి ఒక్కరైతుకు పరిహారం అందించేందుకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు గణన ప్రక్రియను చేపట్టాలని చెప్పారు . ప్రతి క్లస్టర్లో క్రాప్ బుకింగ్ చేసిన ప్రకారం గణన ప్రక్రియ పక్కాగా చేపట్టాలని చెప్పారు . గణన ప్రక్రియపై వ్యవసాయ , ఉద్యాన అధికారులకు సమగ్రమైన అవగాహన ఉండాలని చెప్పారు . పంటనష్టపోయిన కౌలు రైతులకు పరిహారం చెల్లించుట కొరకు చేపట్టిన ఈ గణన ప్రక్రియను మూడు రోజుల్లో పూర్తి చేసి వ్యవసాయ విస్తరణ , మండల వ్యవసాయాధికారులతో పాటు సహాయ సంచాలకులు ఇచ్చిన నివేదికను వ్యవసాయ , ఉద్యాన అధికారులు ధృవీకరణ చేయాలని చెప్పారు . పరిహారం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేయనున్నందున నష్టపోయిన రైతుల భూముల సర్వే నెంబరు , బ్యాంకు , ఐఎఫ్ఎస్సి , ఆధార్ నెంబరు , కుల వివరాలను నమోదు చేయాలని చెప్పారు . జిల్లాలో 2600 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా వేశారని , క్షేత్ర స్థాయిలో విచా రణ ప్రక్రియ నిర్వహి ంచి జాబితా తయారు చేయాలని చెప్పారు . బోగస్ నివేదికలు ఇస్తే కఠిన



చర్యలు తీసుకుం టామని హెచ్చరించా రు . గణన ప్రక్రియ పర్యవేక్షణకు ప్రత్యేకంగా విజిలెన్సు టీములను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు . గణన ప్రక్రియ నిర్వహణకు ప్రతి క్లస్టర్కు ప్రొఫార్మాను అందచేయడం జరిగిందని చెప్పారు . ఎంత విస్తీర్ణంలో పంట నష్టం వాటిల్లిందో పక్కాగా లెక్కలు వేయాలని చెప్పారు . నష్టం ఎక్కువగా జరిగిన క్లస్టర్లులో గణన ప్రక్రియ పూర్తి చేయుటకు అనదపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు . అనంతరం మండలాల్లో సర్వే ప్రక్రియ నిర్వహణ , పంట నష్టం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ టెలి కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు , వ్యవసాయ అధికారి అభిమన్యుడు , ఉద్యాన అధికారి మరియన్న , ఏడిలు , మండల వ్యవసాయ అధికారులు , వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# అవార్డు దక్కించుకున్న గౌతంపూర్ పంచాయతీని అభినందించిన కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 1 (మనం ప్రతినిధి) :** నేషనల్ పంచాయతీ అవారడ్స్ 2021– 22 సంవత్సరానికి హెల్దీ పంచాయతీ విభాగంలో రాష్ట్రస్థాయి లో గౌతాపూర్ గ్రామపంచాయతీ ద్వితీయ బహుమతి సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ అనుదీప్ హర్షం



వ్యక్తం చేశారు. అవార్డు అందుకున్న సందర్భంగా శనివారం ఎంపిడిఓ రమేష్, ఎంపిఓ సత్యనారాయణ, సర్పంచ్ పోడియం సుజాత, జక్కంపూడి షర్మిల ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ చేతులు మీదుగా సర్టిఫికేట్, షీల్ అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ మార్చి 31న హైదరాబాద్ లోని పిజెటిఎస్ఎయు ఆడిటోరియం, రాజేందర్ నగర్ నందు నేషనల్ పంచాయతీ అవారడ్స్ తీసుకోవడం జరిగిందని చెప్పారు. షీల్ ను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు నుండి స్వీకరించబడినట్లు చెప్పారు. ఇంకా ముందు ముందు ఎన్నో రకాల అవార్డులు సాధించాలని, గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు మంచి మంచి పనులు చేస్తూ ముందుకు వెళ్లాలని చెప్పారు. ఈ అవార్డు ద్వారా మీపై మరింత బాధ్యత పెరిగిందని గుర్తు చేశారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారి రమాకాంత్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోడియం సుజాత, పంచాయతీ కార్యదర్శి జక్కంపుడి షర్మిల, ఎంపిడిఓ సకినాల రమేష్ , ఎంపిఒ గుంటి సత్యనారాయణ పాల్గొన్నారు.

# విద్యుత్ హై టెన్షన్ తీగల పట్ల ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలి

## – జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం, ఏప్రిల్ 1 (మనం బ్యూరో) :** విద్యుత్ హై టెన్షన్ తీగల పట్ల ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో అన్నారు. ట్రాన్స్ కో ద్వారా 132కెవి ఖమ్మం నుండి ఆర్టీఎస్ఎస్ (సీతారాంపట్నం) వరకు ఖమ్మం, కూసుమంచి లకు విద్యుత్ పంపిణీ నిమిత్తం హై టెన్షన్ లైన్ 1976 లో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. భారత విద్యుత్ చట్టం 1956 లోని 80వ రూల్ ప్రకారం హై టెన్షన్ లైన్లకు కనీస క్లియరెన్స్ పాటించాలని సంబంధిత ప్రాంతాల ప్రజలకు కలెక్టర్ సూచించారు. కారిడార్ కు 132కెవి హై టెన్షన్ లైన్ కు టవర్ మధ్య నుండి ఇరువైపులా13.5 మీటర్ల కనీస క్లియరెన్స్ పాటించాలని, అదేవిధంగా హారిజంటల్ కనీస క్లియరెన్స్ గా 2.9 మీటర్లు, వర్టికల్ కనీస క్లియరెన్స్ గా 4.6 మీటర్లు పాటించాలని ఆయన తెలిపారు. కనీస క్లియరెన్స్ ఖచ్చితంగా పాటించాలని, ఎటువంటి నిర్మాణాలు, కార్యకలాపాలు చేపట్టకూడదని, ప్రమాదాలు జరగకుండా, ఆస్తి ప్రాణ నష్టం వాటిల్లకుండా, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా జాగ్రత్తలు వహించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రైతు ఆధారిత భీమా కల్పించాలి

## – కేంద్రాన్ని డిమాండ్ చేసిన ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** నియోజకవర్గంలో పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి మండలాల్లో సాయంత్రం ఒక్కసారిగా ఆకాశమంత మేఘావృతమై ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో అకాల వర్షం సంభవించగా గ్రామాలలో మామిడి చెట్లు విరిగిపోవడం,



చేతికి వచ్చిన పంట మామిడికాయలు రాలిపోవడం మామిడి రైతులకు తీవ్ర నష్టం కలిగించింది. పెనుబల్లి మండలంలో ఈ అకాల వర్షం కారణంగా నష్టపోయిన మామిడి రైతుల తోటలను, రాలిపోయిన మామిడికాయలను సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వ్యవసాయ శాఖ ఉద్యాన శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. అంతే కాకుండా కొన్నిచోట్ల కూరగాయలు, మొక్కజొన్న పంట నష్టం సంభవించగా రైతులను పరామర్శించి, రాష్ట్ర ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందే విధంగా సహకరిస్తామని తెలిపారు. వ్యవసాయ శాఖ ఉద్యాన శాఖ అధికారులు యంత్రాంగం సంయుక్తంగా పనిచేసే పంట నష్టం జరిగిన వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదికను పంపాలని వారికి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సూచించారు. ఆకస్మికంగా సంభవించిన అకాల వర్షం రైతుల పాలిట పెను విషాదంగా మారిందని, పంట నష్ట విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని, యంత్రాంగంతో పంట నష్ట నివేదికను తయారుచేసి త్వరలోనే రైతులని ఆదుకునే విధంగా చూస్తామని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య హామీ ఇచ్చారు, నష్టపరిహారం చెల్లిస్తామని, కెసిఆర్ ప్రభుత్వ రైతు ప్రభుత్వం అని కాబట్టి రైతులకు ఎటువంటి నష్టం కలిగించమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు రైతు ఆధారిత భీమా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు మహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, చైర్మన్ కూసంపూడి మహేష్ ,శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, భీమిరెడ్డి వెంకటరెడ్డి, కనగాల వెంకట్రావు, వివిధ మండల వ్యవసాయ శాఖ అధికారులు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభించిన సింగరేణి జిఎం



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 1 (మనం ప్రతినిధి) :** కొత్తగూడెం ఏరియా పరిధిలోని రామవరం గ్రామ పరిసర ప్రాంత ప్రజల లబ్ధి కొరకు గౌతమ్ ఖని ఓ సి ఈ సి కండిషన్ లోని కమ్యూనిటీ డెవలప్మెంట్ లో బాగంగా రామవరం సివిల్ ఆఫీసు ప్రాగణంలో ఆర్ ఓ ప్లాంట్ (మినరల్ వాటర్ ప్లాంట్) ను 10 లక్షల వ్యయంతో నిర్మించారు. ప్రాంగణంలో ఆర్ ఓ ప్లాంట్ (మినరల్ వాటర్ ప్లాంట్) ను కొత్తగూడెం ఏరియా జి.ఎం. జక్కం రమేశ్ ప్రారంబించారు. ఈ సందర్బంగా కొత్తగూడెం ఏరియా జి.ఎం మాట్లాడుతూ, రామవరం గ్రామ పరిసర ప్రాంత ప్రజలు ఈ యొక్క ఆర్ ఓ ప్లాంట్ (మినరల్ వాటర్ ప్లాంట్) వాటర్ ను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి, టిబిజికెఎస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపుకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ ఎం. డి రజాక్, ఎస్ ఓ టు జి ఎం శ్రీ రమేశ్, ఏ.జి.ఎం (సివిల్) టి. సూర్యనారాయణ ఏ.జి.ఎం (పర్సనల్) పి. సామ్యూల్ సుధాకర్, మేనేజర్ ఎన్విరాన్మెంట్ టి. సత్యనారాయణ, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ శ్రీ రమణ రెడ్డి ఈఈ (సివిల్) రాజారాం సీనియర్ పి.ఓ. జి సుధాకర్, మధుకర్ గారు,రాజరత్నం,మర్రి శ్రీను, సూరిబాబు, రాం కుమార్,సత్యనారాయణ,గౌస్,నాగేశ్వరరావు, రామవరం గ్రామస్తులు మరియు రామవరం సివిల్ ఆఫీసు సిబ్బంధి పాల్గొన్నారు.

# దళిత బంధు దళితుల కోసమా లేక అధికారుల, నాయకుల కమిషన్ల కోసమా...

**– బిజెపి మధిర నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు**

**మధిర, ఏప్రిల్ 1 (మనం న్యూస్):** తెలంగాణ రాష్టంలో దళిత బందు అమలు చేయాలంటే నాయకులకు, అధికారులకు కమిషన్లు చెల్లించాలా అధికార ప్రతిపక్ష పార్టీ నాయకులు కుమ్మక్కై కమిషన్లు తీసుకున్నట్లు తమ వద్ద లబ్ధిదారులు వాపోయారని స్థానిక బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మధిర నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు పేర్కొన్నారు.ముఖ్యంగా మధిర నియోజకవర్గం లో పైలెట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసిన చింతకాని మండలం, మధిర మండలం లో రొంపిమాళ్ళ గ్రామంలో అమలు జరుగుతున్నా తీరు ఇక్కడ అధికార పార్టీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు అధికారులకు చేతులు తడవనిదే యూనిట్లు ఇచ్చే పరిస్థితి లేదని ఉదాహరణ కు ఒక టాక్టర్ రైతు వారీగా కొంటె, సుమారుగా 6,00000, అయితే, దళిత బందులో 6,70000 అవుతుంది,ట్రక్కుటైర్స్ కలిపి రైతు వారీగా 1,90000 అవుతుంటే దళిత బందులో 2,30000అవుతుంది. అదేవిధంగా దళిత బందులో లబ్ధిదారులు టెంట్ సామాన్లు కొనుగోళ్లో కుడా అధికారులు చూసించిన షాప్ దగ్గరకే వెళ్లి కొనుగోలు చేయవలసిన అవసరం ఏమిటి? దీంట్లో వారి వాటా ఎంత? గొర్రెల బర్రెలు యూనిట్స్,మెడికల్ షాప్ లు, ఇతర యూనిట్స్ లోకూడా ఎన్నో అవకతవకలు జరిగాయని ఈ విషయంలో ప్రజా ప్రతినిధుల మరియు అధికారుల పాత్ర ఉన్నట్లు వారు ఆరోపించారు. బిజెపి నాయకులు దళిత బందు అందుకున్న లబ్ధిదారులతో మాట్లాడినప్పుడు వాళ్ళ బాధను నాయకులు ముందు వ్యక్తపరిచారని, ఇప్పటివరకు ఇచ్చిన దళిత బందు యూనిట్ల పై పూర్తి స్థాయి విచారణ జరిపించాలాన్ని బిజెపి పార్టీగా డిమాండ్ చేస్తున్నట్టు ఏలూరు నాగేశ్వరావు తెలిపారు. ప్రతిసారి ఎన్నికల్లో దళితులను మోసం చేస్తూ అధికారంలోకి వస్తున్నా నాయకులారా,మీరు చేస్తున్న మోసాన్ని ప్రజలముందు పెట్టి, ప్రజలతో కలసి మీ దోపిడీని అరికట్టానికి పోరాటం చేస్తాం అని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మధిర అసెంబ్లీ కన్వీనర్, ఏలూరి నాగేశ్వరరావు, బీజేపీ జిల్లా కార్యదర్శి, చిలువేరు సాంబశివరావు, జిల్లా అధికారప్రతినిధి, రామిశెట్టి నాగేశ్వరరావు, పట్టణ మండల అధ్యక్షులు, పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి,బీజేవైఎం జిల్లా కార్యదర్శి, కాసినా నాగభూషణం, సీనియర్ నాయకులు, కొప్పురావూరి రామయోగేశ్వరావు బీజేవైఎం మండల, అధ్యక్షులు కుక్కల రాము, ఉపాధ్యక్షులు, పెరుమాళ్ళపల్లి మోహనరావు, మాదిరాజ్ సాయిరామ్,ప్రధాన కార్యదర్శి, బియ్యవరపు రామకృష్ణ,సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులుగా బందెల నర్సయ్య

**– రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సలిగంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలిగా రత్నకుమారి ఎన్నిక**

**– ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లకోసం ఉద్యమిస్తాం**

**– బందెల నరయ్య**

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 1 (మనం ప్రతినిధి) :** దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్ఎఎస్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా కొత్తగూడెం, రుద్రంపూర్ ఏరియాకు చెందిన సీనియర్ నాయకులు బందెల నర్సయ్య ఎన్నికయ్యారు. ఇదే ప్రాంతానికి చెందిన సలిగంటి శ్రీనివాస్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, లక్ష్మి దేవిపల్లి మండలం శేషగిరినగర్కు చెందిన కె.రత్నకుమారి ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైంది. ఇటీవల హైద్రాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో జరిగిన రాష్ట్ర మహాసభలో వీరిని ఎన్నుకున్నారు. వీరితోపాటు మరో ముగ్గురికి జిల్లా నుంచి కార్యవర్గంలో స్థానం లభించింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు బందెల నర్సయ్య మాట్లాడుతూ ప్రైవేటు రంగంలో రజర్వేషన్ల అమలుకోసం దశలవారి ఉద్యమాలు చేపడతామన్నారు. అదేవిదంగా సబ్లన్ నిధులు ఇతర శాఖలను మల్లించకుండా చర్యలు చేపట్టాలని, దళితబంధు పథకం ఎంపిక ప్రక్రియలో జరుగుతున్న అవినీతి అక్రమాలను నివారించేందుకు ఎంపిక ప్రక్రియను ఎమ్మెల్యేల నుంచి తొలగించి కలెక్టర్లకు అప్పగించాలని డిమాండ్ చేశారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానన్న ముఖ్యమంత్రి కేసీఆర్ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి పాలనలో దళితులపై దాడులు హెచ్చుమీరుతున్నాయని, ఎన్ని రక్షణ చట్టాలు చేసినా వాటిని అతిక్రమిస్తూ మతోన్మాద దాడులలకు పాల్పడుతున్నారన్నారు. సాతంత్ర్యం సిద్ధించి ఏడు దశాబ్దాలు దాటినప్పటికి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో దళితులకు ఉండటానికి ఇల్లు, చేసుకోవడానికి పని దొరకని పరిస్థితి నెలకొందన్నారు. రిజర్వేషన్ల రద్దుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని, దళిత, గిరిజనులంతా మేల్కొని మోడీ ప్రభుత్వంపై తిరగబడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభ ఆమోదించిన తీర్మాణాలపై దశలవారి ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.




# పదవ తరగతి పరీక్షల ఏర్పాటు పూర్తి

**– అన్నపురెడ్డిపల్లి ఎంఇఒ సత్యనారాయణ**



**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** ఈ నెల ఏప్రిల్ 3 నుండి ఏప్రిల్ 13 వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని,మండల కేంద్రములో జెడ్పిహెచ్ఎస్ మరియు టిఎస్ డబ్ల్యూఆర్ఎస్ రెండు పాఠశాలలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేసామని మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ అన్నారు.మండలంలోని మొత్తం 5 పాఠశాలలకు చెందిన 282 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని అన్నారు.పరీక్ష కేంద్రాలల్లో సీటింగ్ ఏర్పాట్లు,లైట్స్,ఫ్యాన్స్,ఇఇ కెమెరాలు,శానిటేషన్, మంచి నీటి వసతి ఏర్పాటు చేసేమనీ అన్నారు. పరీక్షా కేంద్రాల్లో పోలీస్ సిబ్బంది,హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు.పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ ఏర్పాటు చేయబడిందని.ఈ పరీక్షలు నిర్వహించడానికి ఇద్దరు చీఫ్ సూపరింటెండెంట్లు, ఇద్దరు డిపార్ట్మెంటల్ అధికారులు,17మంది ఇన్విజిలేటర్స్ నియమించమన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులను ఉదయం 8.45 నుంచి అనుమతించబడుతుందని, 9.30 తరువాత ఎవరినీ అనుమతించమని ఆయన అన్నారు.

# వేచన్ ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

**– అంగన్వాడి చిన్నారులకు కుర్చీలు, పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు**




**ములకలపల్లి, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** నలుగురికి చేయూతనియాలనే ఆకాంక్ష, సాధ్యమైనంతలో సేవ చేయాలనే తపనతో, పాల్వంచ కేంద్రంగా నడుస్తున్న వేచన్ ఫౌండేషన్..శనివారం మండల పరిధిలోని పూసుగూడెం పంచాయతీలోని పకీర్ తండా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు 30 కుర్చీలను మరియు పొగళ్లపల్లి హైస్కూల్ లో పదవ తరగతి పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు ప్యాడ్లను,పెన్నులను వితరణ చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న శ్రీ విజయ శంకర్ దంపతుల జేష్ఠ కుమారుడు వేచన్ అకాల మరణం అనంతరం, వారి కుమారుడి జ్ఞాపకార్థం వేచన్ ఫౌండేషన్ ప్రారంభించి.. పలు సేవా కార్యక్రమాలను గడిచిన కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు...

**సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న వేచన్ ఫౌండేషన్ :**

పాల్వంచ కేంద్రంగా నడుస్తున్న వేచన్ ఫౌండేషన్ గడిచిన కొన్ని సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుంది.హాస్టల్లో ఉండి చదువుకునే పేద విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించడంతోపాటు వారి అవసరాలను పలువిధాలుగా తీర్చుతుంది. అన్నదాన కార్యక్రమాలు, క్రీడా పోటీలు నిర్వహించడం వేచన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్విరామంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు విజయ శంకర్ మాట్లాడుతూ వేచన్ ఫౌండేషన్ ద్వారా జరిగే కార్యక్రమాలను ముమ్మందు మరింత విస్తరించి, అనేకమంది పేద వారికి చేయూతనివ్వాలనే కృతనిష్చయంతో ముందుకు సాగుతున్నామని తెలియజేశారు.

# పది పరీక్షలకు సర్వం సిద్ధం

**– జూలూరుపాడు ఎంఈఓ జి. వెంకట్**

**– మొత్తం 368 మంది విద్యార్థులు**

**– జూలూరుపాడు 190, సెయింట్ ఆంటోనిలో 168 మంది**



**కొత్తగూడెం/జూలూరుపాడు, ఏప్రిల్ 1 (మనం ప్రతినిధి) :** జూలూరుపాడు మండలంలో పదో తరగతి పరీక్షలు నిర్వహించేందుకు సర్వం సిద్ధంగా ఉన్నట్లు జూలూరుపాడు ఎంఈఓ జి వెంకట్ శనివారం తెలిపారు. జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల జూలూరుపాడు లో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపర్డెంట్లుగా సంజీవరావు, ధరావత్ నరసింహారావులు డిఓలుగా రామ్ కుమార్, శంకర్ మహదేవన్ లు ఉన్నారని ఎంఇఓ తెలిపారు. మండలంలో ఎస్ఎస్సి ఎగ్జామ్స్ రాస్తున్న విద్యార్థులు జూలూరుపాడు సెంటర్ నందు 190 మంది విద్యార్థులు, అదేవిధంగా సెయింట్ ఆంటోనీ స్కూల్ నందు 168 మంది విద్యార్థులు ఎస్ ఎస్ సి పరీక్షకు జూలూరుపాడు మండలం నుంచి హాజరవుతున్న పిల్లలు మొత్తం 368 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు ఎంఈఓ తెలిపారు. పరీక్షల నిర్వహణకు ఇన్విజిలేటర్లకు శిక్షణ సమావేశానికి రెండు సెంటర్ల సిఎస్ లు, డివోస్ మరియు కస్టోడియన్ బాబూలాల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలను మోసం చేస్తే గుణపాఠం తప్పదు

**– తెలంగాణ రక్షణ సమితి వ్యవస్థాపకులు నరాల సత్యనారాయణ**



**కల్లూరు, ఏప్రిల్ 1 (మనం న్యూస్):** పోరాటాల పురిటి గడ్డ, తెలంగాణ సాధన సంగ్రామంలో పోరాట ఫలితంగా తెలంగాణ సాధించుకున్నామని, దానికి విరుద్ధంగా ప్రజలను మోసం చేస్తే తెలంగాణ ప్రజలను మోసం చేయకుండా కాపాడేదే తెలంగాణ రక్షణ సమితి పార్టీయేనని పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షుడు నరాల సత్యనారాయణ అన్నారు. శనివారం కల్లూరు పట్టణంలోని హిమాలయ రెస్టారెంట్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు, ఆశయాలకు అనుగుణంగా ఏర్పడినదేనని తెలంగాణ రక్షణ సమితి పార్టీ అని అన్నారు. రైతులకు, వృద్ధులకు, నిరుద్యోగులకు, వికలాంగులకు, ఉద్యమకారులకు అండగా ఏర్పడినదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సమస్యల పోరాటానికై సిద్ధంగా ఉంటుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ ను లీక్ చేసి 30 లక్షల మంది నిరుద్యోగులతో, వారి కుటుంబాలతో చెలగాటం ఆడిందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రాలేదు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదు, దళితులకు మూడు ఎకరాల భూమి ఏమైంది...? మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, సీతారామ ప్రాజెక్ట్, కాళేశ్వరం ప్రాజెక్టులు అవినీతిమయంగా మారయని అన్నారు. పోడు వ్యవసాయదారులకు పట్టాలు ఇవ్వలేదని, ధరణిలో గందరగోళం ఏర్పడిందని, రాష్ట్రమంతట దళిత బంధువు అమలు చేస్తానంటూ బిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు నేటికీ రాష్ట్రంలో అమలు కాలేదని, మాయమాటలు చెప్పి కాలం గడుపుకుంటున్నారని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సమస్యలను వదిలిపెట్టి ప్రధానమంత్రి సీటుపై మోజుతో బిఆర్ఎస్ పార్టీ ప్రయత్నం చేస్తుందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక నేటికి కౌలు రైతుల సమస్యలను పక్కనపెట్టి వారి మనోభావాలను దెబ్బతీశారని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతులకు అన్ని రకాలుగా సహకరించి ఆదుకుందని, రైతులకు అనేక దపాలుగా రుణాలు అందించి పెట్టుబడిలను సకాలంలో కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా అందించినదని అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత కౌలు రైతులను పూర్తిగా మరిచిపోయి వారి అభివృద్ధిని నీరుగారే విధంగా చేసిందని ప్రతి విషయాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను కాపాడేందుకు ఏర్పడిన టిఆర్ఎస్ పార్టీలోకి మాజీ ఎంపీ, ఎమ్మెల్యేలు సర్పంచులు, ముఖ్య నేతలు సంప్రదింపులు జరుపుతున్నారని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి ఆశయంగా వచ్చే ప్రతి నేతకు టిఆర్ఎస్ లో అవకాశం ఉంటుందని అన్నారు. అదే క్రమంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు. రానున్న కాలంలో తెలంగాణ రక్షణ సమితి రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో పోటీకి సిద్ధంగా ఉందని అన్నారు. ప్రజల ప్రయోజనాల కోసమే పార్టీ సిద్ధాంతాలను మ్యానిఫెస్టో లో పెట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సమితి పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి కే దుర్గా, ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షురాలు సిహెచ్ పద్మ, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతి, సత్తుపల్లి నియోజకవర్గం ఇన్చార్జి జి శ్రీలత, ముస్లిం, మైనార్టీ జిల్లా ఇన్చార్జి నాయకులు ఎండి సలీం, తదితరులు పాల్గొన్నారు.

# చింతల రాంబాబు సేవలు మరువలేనివి...

**– తాతా సుధాకర్**



**కొణిజర్ల, ఏప్రిల్ 1 (మనం న్యూస్):** కొనిజర్ల మండల కేంద్రంలోని,కొణిజర్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గ్రామ శాఖ అధ్యక్షులు చింతల రాంబాబు ఇటీవల అనారోగ్యంతో మరణించినారు. వారి దశదిన కర్మ కార్యక్రమం శనివారం మండల కేంద్రంలోని స్వగృహంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, సానుభూతి పరులు, బంధువులు కుటుంబ సభ్యులు కలసి ఘనంగా నిర్వహించినారు.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొణిజర్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాతా సుధాకర్ రావు,మాజీ సొసైటీ చైర్మన్ మోత్కూరు వెంకటేశ్వరరావులు హాజరై రాంబాబు చిత్రపటానికి పూలవమాల వేసి ఘనంగా నివాళులర్పించినారు. ఈ సందర్బంగా తాతా సుధాకర్ రావు మాట్లాడుతూ రాంబాబు సేవలు మరువలేనివని వారు లేని లోటు తెలుగుదేశం పార్టీకి తీరని లోటని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని, వారి ఆశయాల సాధనకు కృషి చేస్తామని ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబ సభ్యులకు ఓదార్చి దైర్యంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతల మల్లయ్య, తుప్పతీ వెంకన్న, ఆంజనేయులు,వెంకన్న, నరసయ్య, పుల్లయ్య,దామ శ్రీను,వెంకటేశ్వర్లు, రామ మల్లయ్య,నగేష్, సత్యం,మద్యం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై బీజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది



**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 1 (మనం న్యూస్):** బిజెపి అరాచక పాలనను. ప్రజలు అంతమొందించే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. బీజేపీ నేతృత్వంలో ఖూని చేయబడుతున్న ప్రజాస్వామ్యానీ కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై సత్తుపల్లి మండలం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు కొ్రపాటి సాల్మన్ రాజు పేర్కొన్నారు. ఏఐసీసీ,టీపీసీసీ , పిలుపు, మేరకు ఈరోజు కాంగ్రెస్ కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు సందర్భంగా వారు మాట్లాడుతూ, అఖిల భారత కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ పై బీజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గుజరాత్ సూరత్ కోర్టులో 2021లోనే రాహుల్ గాంధీ పై విచారణ ముగిసిందని ఉద్దేశపూర్వకంగా మళ్ళీ 2022 లో పిటిషనర్ పుర్నేష్ మోడీ రాహుల్ గాంధీ ని మళ్ళీ కోర్టు కి పిలిపించాలని అప్పుడున్న జడ్జీ ను కోరడంతో ఇన్ని సార్లు ఒక వ్యక్తిని విచారణ పేరిట పిలవడం వేదింపులు కిందకు వస్తుందని అది నేరమని సదరు జడ్జీ పిటిషనర్ కి చెప్పడం జరిగిందని అన్నారు. అయితే పూర్నేష్ మోడీ హైకోర్టు కి వెళ్లి స్టే తెచ్చుకొని కొన్నాళ్లపాటు ఆగి ఎప్పుడైతే రాహుల్ గాంధీ పార్లమెంట్లో మోడి అక్రమాలపై, అదాని ఆస్తులపై ప్రశ్నించడం మొదలు పెట్టారో మళ్ళీ కేస్ ను ప్రారంబించి వెను వెంటనే విచారణ రెండు ఏండ్లు జైలు శిక్ష విధిస్తూ తీర్పు రావడం జరిగింది తెలిపారు. ఈ ప్రధానమంత్రి, కేబినేట్ మంత్రులు, మొత్తం వ్యవస్థ కలిసి ఒక వ్యక్తిని కాపాడటానికి ఇంతగా ఎందుకు ప్రయత్నిస్తున్నరనేది ప్రజలు ఆలోచించాలని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి పార్టీలకతీతంగా ప్రజాస్వామ్యవాదులు జర్నలిస్టులు అందరూ ఒకే తాటిపై ఉండి దేశ ప్రజాస్వామ్యన్ని కాపాడుకోవాలని కోరారు. రాష్ట్రంలో కేసీఆర్ దేశంలో మోడీ రాచరిక పాలన చేస్తున్నారని అన్నారు. మోడీ రాజ్యంగ సంస్థలను తన గుప్పిట్లో పెట్టుకొని వాటికున్న స్వయం ప్రతిపత్తిని దెబ్బ తీస్తున్నారు.ప్రజలు అన్ని గమనిస్తున్నారని నియంతృ ప్రభుత్వం ని గద్దె దింపడం ఖాయమని ఆయన అన్నారు. మీడియా సోదరులు వాస్తవాలని ప్రజలకు తెలియపరచి ప్రజా స్వామ్యాన్ని కాపాడటంలో తమ వంతు ప్రయత్నం చేయాలనీ అన్నారు.మా అగ్ర నేత రాహుల్ గాంధీని కక్ష పూరితంగా పార్లమెంట్లో కి రాకుండా సభ్యత్వం రద్దు చేయించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సృష్టించిన జాతి సంపదను మోడీ తన స్నేహితులకు ధారాధత్తం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి నియంతకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో. ండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొ్రపాటి సాల్మన్ రాజు సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, కాలం కృష్ణ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్, రాయల్ కోటేశ్వరరావు, బీసీ సెల్ నాయకులు, వేల్పుల ప్రసాదు, ఎస్సీ సెల్ అధ్యక్షులు జొన్నగడ్డ శ్రీనివాసరావు. తాళ్ల అర్జున్ రావు,దేవుళ్ళ పెద్దిరాజు కనపర్తి కుమారి పాల్గొన్నారు.

# పల్లెల్లో ఆత్మీయ సమ్మేళనాల సంబరాలు

**– నియోజకవర్గంలో జరగనున్న 18 ఆత్మీయ సమ్మేళనాలకు ప్రతి బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల్ని భాగస్వామ్యం చేస్తాం**

**– సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య**



**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 1 (మనం న్యూస్):** వేంసూరు మండలం, ఆడసర్లపాడు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్ళి ఏప్రియల్ 3 తారీకున బీరాపల్లిలో జరగనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుమేరకు చేపడుతున్న బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి కుటుంబ సమేతంగా విచ్చేయాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానం పలికిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య.ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుమేరకు చేపడుతున్న బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలలో భాగంగా ఏప్రిల్ 3 తారీఖున బీరాపల్లిలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో జరగనున్న మండల బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి కుటుంబ సమేతంగా విచ్చేయాలని కోరుతూ వేంసూరు మండల పరిధిలోని అడసర్లపాడు గ్రామంలో ప్రతి ఇంటికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వెళ్ళి ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానం పలికారు. ఆత్మీయ సమ్మేళన ఆహ్వానానికి విచ్చేసిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి గ్రామ మహిళలు ప్రతి ఇంట హారతిపట్టి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆత్మీయ సందేశ కరపత్రం, బీరాపల్లి ఆత్మీయ సమ్మేళన ఆహ్వాన పత్రిక, ప్రతి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను తెలుపుతూ ప్రచురించిన కరపత్రాలని ప్రతి గడపకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అందజేశారు.

# రైతు సోదరులకు అండగా ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 1 (మనం న్యూస్):** సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 78 లో గల 47.03 ఎకరాల భూమిని రైతు సోదరులు తమ భూమిని ప్రాజెక్టులో కోల్పోవడం జరిగినది.ప్రభుత్వం నుండి ప్రాజెక్టులో నిర్వహితులైన రైతు సోదరులకు ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం రాపోగా రైతు సోదరులు స్థానిక సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య దృష్టికి తీసుకుపోగా, శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య దానిపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా కలెక్టర్ , ప్రభుత్వంతో రైతు సోదరుల ఆవేదన వ్యక్తం చేసే వారికి తగిన న్యాయం జరిగే వరకు వారి వెంటే నిలిచి 78 సర్వేలో గల 47 ఎకరాల మూడు కుంటలకు ఎకరాకు 10 లక్షల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వము నుండి మంజూరు చేయించడం జరిగినది.స్థానిక క్యాంప్ ఆఫీస్ నందు శనివారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కి కృతజ్ఞతా భావంతో రైతు సోదరులు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే సండ్ర ని సన్మానించడం జరిగింది.తమకు అండగా నిలిచిన ప్రభుత్వానికి ఎమ్మెల్యే సండ్ర కి రైతు సోదరులందరూ రుణపడి ఉంటామని ప్రభుత్వానికి తమ నిండు ఆశీర్వది ఎల్లవేళలా ఉంటాయని ఆనందం వ్యక్తం చేశారు.

# అన్నదాన కార్యక్రమం



**మధిర, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :**

శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం వర్తక సంగం మధిర లో ప్రతి శనివారం అన్న గోవిందం జరుగును. ఈ కార్యక్రమంలో భాగంగా అన్నదానం దాతలు కీర్తిశేషులు కాలం శశిరేఖ జ్ఞాపకార్థం వారి భర్త కాలం వీరభద్రం ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ,కపిలవాయి జగన్మోహన్రావు, వెచ్చ శ్రీనివాసరావు, వేముల ఆంజనేయులు, యార్లగడ్డ నరసింహారావు, బొగ్గవరపు గణేష్ తదితరులు మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# మార్చి నెలలో 4.34 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

## – జీఎం షాలేం రాజు



**ఇల్లందు, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** ఇల్లందు సింగరేణి ఏరియా జిఎం కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో మార్చి నెల బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత వివరాలను ఏరియా జి.యం ఎం.షాలేమురాజు తెలిపారు. మార్చి–2023 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 3.08 లక్షల టన్నులకు గాను 4.34 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 141 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. ఇల్లోంగ్ ఏరియాలో అండర్ గ్రౌండ్ మైన్స్ ఓసి లు ఉన్నప్పటికీ ఇంత ఉత్పత్తి ఉత్పాదక సాధించలేదని ఇల్లందులో కార్మికులు నిండుగా ఉన్నప్పుడు లక్ష్యాలు సాధించలేకపోయామని ఇప్పుడు కార్మికులు లేకపోయినా లక్ష్యాలను అధిగమించడంలో ఇల్లందు ప్రథమ స్థానంలో ఉందని ఆనందం వ్యక్తం చేశారు. తన హయాంలో ఉత్పత్తి ఉత్పాదకత సాధించడం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు .అలాగే 3.46 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా, 0.82 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా ఆర్.సి.హెచ్.పి ద్వారా 1.43లక్షల టన్నులు మొత్తం 5.71లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగింది. మార్చి నెలలో 95 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని తెలిపారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయడం పట్ల సంబంధిత అధికారులు ఉద్యోగులను,సూపర్వైజర్లను జి.యం ప్రత్యేకంగా అభినందించారు.ఈ సమావేశంలో యస్వోటు జియం మల్లారపు మల్లయ్య, డిజియం (పర్సనల్) జీవి.మోహన్రావు ఏ.జి.ఎం(ఐ.ఇ.డి) యం.గిరిధరరావు, ఎం.టి(పర్సనల్) సాయి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు. 2022–23 ఆర్థిక సంవత్సరానికి 18,79.225 లక్షల టన్నుల సాధించి 130 శాతంతో ఉత్పత్తి సాధించినందుకు కార్మికులకు స్వీట్ ప్యాకెట్లను పంపిణీ చేసిన జియం... ఇల్లందు ఏరియా జేకే ఓసీలో 2022–23 ఆర్థిక సంవత్సరానికి గానూ 14.50 లక్షల టన్నులకు గాను 18,79,225 లక్షల టన్నులతో 130 శాతం ఉత్పత్తి సాధించి నందుకు గానూ శనివారం ఏరియా జియం యం.షాలేము రాజు కార్మికులకు స్వీట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాకు ఆర్థిక సంవత్సరానికి నిర్ధేశించిన లక్ష్యాన్ని 27 రోజుల ముందుగానే అధిగమించడం కార్మికులు అధికారులు సమన్వయం కృషితో లక్ష్యాన్ని చేదించారని హర్షం వ్యక్తం చేశారు. ఇదే ఉత్సాహంతో 2023–24 ఆర్థిక సంవత్సర లక్ష్యాన్ని సైతం అధిగమించాలని కార్మికులు అధికారులు సమిష్టి లక్ష్యాన్ని చేదించాలని సూచించారు. అదేవిధంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పై అధికారుల సూచనలు, సలహాలు పాటించాలని, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించి సింగరేణి సంస్థ అభివృద్ధికి పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, కాలరీ మేనేజర్ పులి పూర్ణచందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చిన్నయ్య, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి.శ్రీహరి, అసిస్టెంట్ మేనేజర్లు ఎ. వెంకటేశ్వర్లు, కిషన్, శ్రీనివాస్, నాగేశ్వర రావు, సతీష్, నరేష్, అరుణ్ దినాకర్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షులు రంగనాథం, ఫిట్ సెక్రటరీ జి.సంజీవరావు ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీన పరుస్తున్న బిజెపి

## – రాహూల్ గాంధీ పై అనర్హత వేటు పై మండి పడ్డ నాయకులు
## – ప్రతి గడపగడపకు బిజెపి దిగజారుడు రాజకీయాలను తీసుకెళ్లాలని నిర్ణయం



**బోనకల్, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు,కాంగ్రెస్ ఎంపీ,యువనేత రాహుల్ గాంధీ పై లోక్సభ సెక్రటేరియేట్ మార్చి 23వ తేదీ వేసిన అనర్హత వేటు,లోక్సభ సెక్రటేరియేట్ రాహూల్ గాంధీ నీ లోక్సభ నుంచి డిస్క్వాలిఫై చేయడం, ఆయన నివాసం ఉంటున్న నివాసాన్ని ఖాళీ చేయాలంటూ నోటీసుల జారీ ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉందని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ హుస్సేన్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతు ఈ దేశానికి స్వాతంత్రం తెచ్చింది గాంధీ కుటుంబం అని,దేశం కోసం వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ వారికి ఎదురొడ్డి నిలిచి పోరాడిన కుటుంబం గాంధీ కుటుంబం అని అన్నారు. అలాంటి కుటుంబం నుంచి పుట్టిన రాహుల్ గాంధీ చిన్నతనం నుంచి వారి అడుగుజాడల్లో నడుస్తూ దేశంలో పలు ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ ఇటీవల దేశవ్యాప్తంగా సుమారు 4000 కిలోమీటర్లు పైగా భారత్ జోడోయాత్రతో ప్రతి ఒక్క పేదవాడి కష్టాన్ని తెలుసుకొని వారికి అండగా నిలుస్తూ వచ్చారని తెలియజేశారు.అలాంటి వ్యక్తి ప్రధాని మోదీని ఇంటిపేరుతో దూషించారంటు సూరత్ కోర్టు,రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలుశిక్ష విధించడం హేయమైన చర్యగా అభివర్ణించారు.రాహుల్ పై నేరపూరిత పరువునష్టం కేసు వేసిన ప్రధాని మోడి బీజేపీలో ఉన్న 277 మంది ఎంపీలు పలు కేసుల్లో ఉన్న వారిని ఎందుకు పార్లమెంట్లో కొనసాగిస్తున్నారో దేశ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రజాప్రాతినిధ్యం చట్టం సెక్షన్ 8 ప్రకారం వారందరినీ దోషులుగా పార్లమెంట్ నుంచి డిస్ క్వాలిఫై చేయాలనీ డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ పై ప్రధాని మోడీ పాల్పడిన దుశ్చర్యను మండలంలోని నాయకులు ప్రతి గడపగడప తీసుకువెళ్లి బిజెపి దిగజారుడు రాజకీయాలకు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, జెడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు వైస్ ఎంపీపీ గూగులోత్ రమేష్,కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు,చొప్పకట్లపాలెం సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భానోత్ శ్రీనివాసరావు,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేబ్రోలు మల్లికార్జున్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఓకే బద్రి నాయక్,సేవాదళ్ మండల అధ్యక్షుడు చింతేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించిన జెడ్పీ సిఇఓ



**బోనకల్, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** మండలంలోని తూటికుంట్ల గోవిందపురం ఎల్ లక్ష్మీపురం గ్రామాలలోని అకాల వర్షాల వలన దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను శనివారం విస్తృతంగా పరిశీలించిన వ్యవసాయ శాఖ వారు చేపట్టిన పంట నష్టం నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేసి సంబంధిత అధికారులకు పంట నష్టం అంచనా మరియు రైతుల నుంచి సేకరించవలసిన వివరాలు గురించి దిశా నిర్ధేశం చేశారు..ఈ కార్యక్రమంలో బోనకల్ ఎంపిడీవో బి.వేణుమాధవ్ , వ్యవసాయ అధికారి ఏ. శరత్ బాబు , వ్యవసాయ విస్తరణ అధికారులు రైతు బంధు కన్వీనర్ వేమూరి ప్రసాద్, త్రివేణి, నాగసాయి గ్రామపంచాయతీ కార్యదర్శి శివుడు మరియు ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 100 శాతం ఇంటి పన్నులు వసూలు : ఎంపీఓ వీరస్వామి



**కల్లూరు, ఏప్రిల్ 1 (మనం న్యూస్):** నిర్దిష్టమైన ప్రణాళికతో, ప్రజల సహకారంతో, అధికారుల చేయూతతో ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని ఇంటి పన్ను వసూలను 100% పూర్తి చేయగలిగామని ఎంపీఓ వీరస్వామి తెలిపారు. సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలంలోని 31 గ్రామపంచాయతీలో ఇంటి పన్నుల వసూళ్లు 100% పూర్తిచేసి ఖమ్మం జిల్లాలోనే కల్లూరు మండలం మొదటి స్థానంలో ఉందని అన్నారు. మండలంలో ఇంటి పన్నుల డిమాండ్ రూ.1,25,25,571/– ఉండగా, ఇంటి పన్నులు వసూళ్లు శుక్రవారంతో పూర్తిస్థాయిలో వసూలు చేసినట్లు తెలిపారు.ఇంటి పన్నులు వసూలు చేయడంలో సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు, గ్రామపంచాయతీ సిబ్బంది విశేష కృషి చేశారని తెలిపారు. ప్రజా ప్రతినిధులు ఎంపీపీ,జడ్పిటిసి సహకారం లక్ష్యం చేరుకునేందుకు ఉపయోగపడిందని అన్నారు. అందరూ సహకరిస్తే ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా కృషిచేసి, మండలాన్ని అభివృద్ధి దిశలో కొనసాగిస్తామని తెలిపారు.

# 10 పరీక్షలలో 100% ఫలితాలు సాధించాలి

## – టెన్త్ విద్యార్థులకు జామెంట్రీ బాక్స్‌ల అందజేత
## – ఉపాధ్యాయులు ఇస్లావత్ నరేష్



**ఆళ్లపల్లి, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వీరన్న అధ్యక్షతన శనివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు, ఈ వీడుకోలు సమావేశానికి ముఖ్య అతిదిగా ఆళ్లపల్లి మండల టీఎస్ టిటిఎఫ్ అధ్యక్షులు ఇస్లావత్ నరేష్ విచ్చేసి పిల్లలకు జామెంట్రీ బాక్స్ లను అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించేలా పట్టుదలతో చదివి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించానలు చేశారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిర్వాసితుల సమస్యలపై సింగరేణి జిఎంతో చర్చించిన ఎమ్మెల్యే వనమా



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 1 (మనం ప్రతినిధి) :** సింగరేణి కొత్తగూడెం ఏరియా లోని ఎస్ ఆర్ టి, వనమా నగర్ మరియు మాయాబజార్ నిర్వాసితుల సమస్యలపై సింగరేణి కాలరీస్ కంపెనీ ఏరియా జిఎం జక్కం రమేష్ తో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చర్చించారు. ఈ సమావేశంలో సింగరేణి డి జి ఎం సివిల్, ఎస్టేట్ మేనేజర్, సెక్యూరిటీ అధికారి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌సి రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



**బోనకల్, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** ఏప్రిల్ 4న బోనకల్ మండలంలోని అన్ని గ్రామాల నుండి మాదిగలు మాదిగ ఉప కులాలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ మంద అశోక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో అశోక్ మాట్లాడుతూ హైదరాబాద్, విజయవాడ నగరాల ముట్టడిని జయప్రదం చేద్దాం అన్నారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమం గత 29 సంవత్సరాలుగా నడుస్తుంది. సామాజిక న్యాయం అనే పదానికి దిక్సూచిగా నిలబడగల నినాదం ఏదైనా ఉంది అంటే అది ఎమ్మార్పీఎస్ మాత్రమే. ఈ దేశంలో ఎవరి జనాభా ఎంతో వారికి వారి జనాభా కు తగ్గ ఫలితాలు అన్ని రంగాల్లో దక్కాలి అనేది అందులో భాగంగా ఎస్సీల్లో ఉన్న అన్ని కులాలకు రిజర్వేషన్ ఫలాలు కూడా వారి వారి జనాభా కు తగ్గట్లుగా అందాలని ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై గత 29 సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరుగుతుంది. ఇట్టి కార్యక్రమాన్ని ఏప్రిల్ 4న నగరాల ముట్టడిని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మరికంటి గంగాధర్ మాదిగ, బలవంతపు నరసింహారావు మాదిగ, దాసరి నాగరాజు మాదిగ, ఇరుగు పుల్లారావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ నిరంకుశ విధానాలను ప్రతిఘటించండి : ఏఐకేఎంఎస్



**ఇల్లందు, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** సాధారణ,మధ్యతరగతి ప్రజలు రోగం,నొప్పులకు వాడే ఔషదాలను (టాబ్లెట్ లను) సైతం 12 శాతానికి పెంచుతూ సామాన్యులను రోడ్డున పడేస్తుందని అఖిలభారత రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేందర్. అన్నారు . శనివారం అఖిల భారత రైతు కూలీ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సమావేశంఏఐకేఎంఎస్. జిల్లా అధ్యక్షులు బట్టు ప్రసాద్ అధ్యక్షత, సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సురేందర్ మాట్లాడుతూ ఈఎంఐ. వడ్డీరేట్ల పెంపు,యూపీఐ. లావాదేవీలపై పన్ను,టోల్ ట్యాక్స్,సిమెంట్ ధరలు పెంచుతూ ఏప్రెల్ 1 నుండి అమలు చేస్తున్నట్లు ప్రకటించిందని, ఇది పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలకు తడిగుడ్డతో గొంతు కోయడమే తప్ప మరొకటి కాదని అన్నారు. ఇప్పటికే ప్రజలు కరోన మహమ్మారి కారణంగా ఆర్థికంగా నష్టపోయి కోలుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు.ప్రజలపై పన్నుల,అధిక ధరల భారాన్ని తగ్గించాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు,బహుళజాతి సంస్థలకు లక్షల కోట్ల రూపాయలకు రాయితీ ఇచ్చి,ఆ లోటు పూడ్చడానికి సాధారణ, మధ్యతరగతి ప్రజలపై అధిక బరాన్నీ మోపుతున్నారని విమర్శించారు. మరోవైపు దేశభక్తి పేరు చెపుతూనే దేశ,ఖనిజ సంపదను, వనరులను,ప్రభుత్వం రంగ సంస్థలను పెట్టుబడిదారులకు అప్పనంగా కట్టబెడుతున్నారు.అది చాలక నిత్యం రోగాలతో (బిపి,షుగర్,కొలెస్ట్రాల్, శ్వాస కోశ,మూత్రపిండాలు సమస్యలు, క్యాన్సర్ లాంటి దీర్ఘకాలిక రోగాలతో) సాహసం చేస్తున్న ప్రజలకు మరింత భారంగా ధరల పెరుగుదలతో మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా మారిందని అన్నారు. 857 రకాల మందులపై 12 శాతం పెంచుతున్నట్లు జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థ ఎంపీపీఏ చేసిన నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. మోడీ అనుసరిస్తున్న నిరంకుశ విదానాలను, ప్రజలు, రైతు కూలీలు ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏ ఐ కేం ఎమ్ ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కుంజా కృష్ణ, కోశాధికారి జక్కుల రాంబాబు , జిల్లా నాయకులు కోరం సీతారాములు, సూర్నపాక నాగేశ్వరరావు,ఎట్టి నరసింహారావు,బత్తిని సత్యం,గుగ్గెల రాజు,బచ్చల సారయ్య, పూనెం రంగన్న, తదితరులు పాల్గొన్నారు...

# ఎకరానికి రూ.40 వేలు నష్టపరిహారం చెల్లించాలి..

## – జిల్లా కాంగ్రెస్ నాయకులు బాలాజీ డిమాండ్



**కొణిజర్ల, ఏప్రిల్ 1 (మనం న్యూస్):** అకాల వర్షాలకు మొక్కజొన్న పంటలు దెబ్బతిని రైతంగం తీవ్ర సంక్షోభంలో కోరకపోయిందని తక్షణమే ప్రభుత్వం రైతాంగానికి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 40000 రూపాయల నష్టపరిహారాన్ని అందించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు బానోత్ బాలాజీ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం పెద్దగోపతి గ్రామంలో అకాల వర్షానికి గాలి దుమారాకు నేలపాలైనటువంటి మొక్కుతున్న పంటను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు నారాయణరావు, దొబ్బల సౌజన్య తో కలిసి బాలాజీ మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశానికి రైతు ఎన్నువముక లాంటివాడని అలాంటి రైతు ఈరోజు పంట నేలపాలు అవటంతో దిక్కు తోచక అయోమయ స్థితిలో ఉన్నారని అలాంటి రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఎకరానికి 50 నుంచి 60000 పెట్టుబడులు పెట్టి నాప్పటికి కనీసం 20 వేల రూపాయల కూడా వచ్చే పరిస్థితి లేదని తమ ఆవేదన వ్యక్తపరిచారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి పదివేల రూపాయలు మాత్రమే పూర్తిగా నష్టపోయినటువంటి పంటకు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటుందని ఇది సరైన పద్ధతి కాదని ఎకరంలో సగం వరకు నష్టపోయిన పూర్తిగా నష్టపరిహారాన్ని ఎకరానికి నష్టపరిహారాన్ని పెంచి 40 వేలకు తగ్గకుండా అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అలాకానిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కష్టకాలంలో ఉన్నప్పుడు రైతులును ఆదుకోవాల్సిన ప్రభుత్వం కంటి తుడుపు చర్యలు తీసుకుంటూ నామమాత్రంగా సర్వేలు చేసి రైతాంగాన్ని మోసం చేసే విధంగా వ్యవహరిస్తుందని ఇది సరైన పద్ధతి కాదని తక్షణమే సర్వే పారదర్శకంగా చేసి ప్రతి రైతును ఆదుకునే విధంగా చర్యలు తీసుకొని వ్యవసాయ రంగాన్ని తిరిగి గాడిలో పెట్టాలని బాలాజీ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు జిల్లా మహేష్ సొసైటీ డైరెక్టర్ శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ పుల్లారావు వినుకొండ రాంబాబు పలువు రైతులు ఉన్నారు.

# ప్రజాస్వామ్యానికి ఉరి వేస్తున్న కేంద్ర ప్రభుత్వం

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ : కారేపల్లిలో కాగడాల ప్రదర్శన




**కారేపల్లి, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** అధికార బలంతో కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి ఉరి వేస్తుందని, రాహుల్ గాందీపై చర్యల ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు వంటిదని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు. రాహుల్ గాంధీపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిరసనగా శనివారం కారేపల్లిలో కాగడాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రశ్నిస్తే సమాధానాలు చెప్పాల్సిన పాలకప్రభుత్వాలు సమాధానాలు లేక ప్రశ్నించే గొంతులను అణిచివేసేవిధంగా కేసులు పెడుతున్నారన్నారు. దేశవ్యాప్తంగా వేల పరువు నష్టం కేసులు పెండింగ్‌లో ఉన్నా ఒక్క రాహుల్ గాంధీ కేసు మాత్రమే త్వరగా విచారణకు వచ్చి శిక్ష పడేవిధంగా చేసి న్యావ్యవస్థను సైతం తమ అధికారంతో వాడుకుంటున్నారన్నారు. జోడు యాత్రకు ప్రజలలో వస్తున్న మద్దతు జీర్ణించుకోలేక రాహుల్ గాంధీ పై అక్రమంగా అనర్హత వేటు వేశారన్నారు. రాహుల్ గాంధీకి మద్దతుగా 16ప్రతిపక్ష పార్టీ ఎకమైయ్యాని, రాహుల్ గాంధీనికి అరెస్టు చేయాలని చూస్తే జైల్‌భరో కార్యక్రమం నిర్వహించి, దేశావాప్త కాంగ్రెస్ కార్యకర్తలు మద్దతు తెలిపేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. నరేంద్రమోదీ అసమర్ధ విధానాలనుప్రజలలోకి తీసుకుని వెళ్ళి రాబోయే ఎన్నికలలో బీజేపిని గద్దెదించడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సినిమాహాల్ సెంటర్ నుండి స్థానిక బస్‌స్టాండ్ వరకు కాగడాలతో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాశ్, వైరా నియోజకవర్గ నాయకులు, టిపిసిసి సభ్యులు మాళోత్ రాందాస్ నాయక్, జిల్లా యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్లపల్లి సంతోష్, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు మేదరి టోని, సొసైటీ డైరెక్టర్ బాణోత్ హీరాలాల్, సురేందర్ మనియర్, షేక్ అప్సర్, గుగులోత్ హర్షానాయక్, కడియాల రాజు, సట్టు వీరభద్రం, పాటి నర్సయ్య, వినోద్, తాజుద్దీన్, తోహిద్, రవీందర్, భీముడు, నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మండల వ్యసాయ అధికారి



**కొణిజర్ల, ఏప్రిల్ 1 (మనం న్యూస్):** కొణిజర్ల మండలం, చిన్నమునగాల గ్రామంలో ఇటీవల అకాల వర్షానికి దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను స్థానిక కొణిజర్ల మండల వ్యసాయ అధికారి డి బాలాజీ పరిసీలించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షానికి జిల్లా వ్యాప్తంగా కొణిజర్ల మండలంలో ఎక్కువగా పంటల నష్టం జరిగిందని పంటల నష్ట నమోదు పారదర్శకంగా జరుగుతుందని రైతులు ఏ విధమైన అపోహలకు గురి కావద్దని, రైతులను ఆదుకోవాలనే ప్రభుత్వం నష్ట పరిహారం ప్రకటించినదని తెలిపి, పంటల నమోదుకు రైతులు సహకరించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు, వీఆర్ఏలు, పంచాయితీ సిబ్బంది, రైతులు ఉన్నారు.

# ఆర్టీసీ నాగేశ్వరరావు కుటుంబాన్ని పరామర్శించిన ఆర్టీసీ ఉద్యోగులు



**ఖమ్మం, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** రోడ్డు ప్రమాదంలో కుమారుడిని కోల్పోయి పుత్రశోకంతో ఉన్న మేడేపల్లి గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ పోతునూక నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను ఆర్టీసీ ఖమ్మం డిపో ఉద్యోగులు పరామర్శించారు. శనివారం మధ్యాహ్నం మేడేపల్లి లోని నాగేశ్వరరావు ఇంటికి వెళ్ళిన ఆర్టీసీ ఉద్యోగులు దివంగత శివరామకృష్ణ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.చేతికొచ్చిన కొడుకు అకాల మరణంతో కన్నీరు పెట్టిన నాగేశ్వరరావును ఆర్టీసీ ఉద్యోగులు ఓదార్చారు.బాధాకరమైన ఈ సమయంలో కుమారుడి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ,మనోధైర్యం కలిగి ఉండాలని ఆయన కు సూచించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్,ప్రచార కార్యదర్శి తోకల బాబు,ఖమ్మం డిపో అధ్యక్ష,కార్యదర్శులు సిరిపురపు సీతారామయ్య,గుండు మాధవరావు నాయకులు గుగ్గిళ్ల రోశయ్య,పగిళ్ళపల్లి నరసింహారావు, బుగ్గవీటి లింగమూర్తి,బొడ్డు ఉపేందర్, ఎ.కిరణ్, బి.ఉపేంద్రయ్య, కాసిరాజుగూడెం ఉపేందర్,షేక్ మీరా పాల్గొన్నారు.

# జిల్లాకు చేరిన రంజాన్ తోఫా



**కారేపల్లి రూరల్, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** ముస్లింలకు రంజాన్ సందర్భంగా ప్రభుత్వం అందిచే రంజాన్ తోఫా జిల్లాకు చేరుకుందని త్వరలోనే మండల ప్రజలకు అందుతుందని మండల బిఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ గౌస్‌పాషా తెలిపారు. శనివారం కారేపల్లిలొ ఆయన మాట్లాడుతూ తెలంగాణప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి అన్ని వర్గాల ప్రజలకు సముచితస్థానం దక్కుతుందన్నారు. రంజాన్ పురస్కరించుకుని పేద ముస్లిం కుటుంబాలకు అందచేసే కానుక త్వరలొనే వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్ ఆధ్వర్యంలొ అందుతుందన్నారు.

# సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



**కారేపల్లి రూరల్, ఏప్రిల్ 1 (మనం న్యూస్):** మండల పరిధిలోని నానునగర్ తండా సర్పంచ్ బాణోత్ రాంజీని వైరా శాసన సభ్యులు లావుడ్యా రాములు నాయక్ శనివారం పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలొ తీవ్రంగా గాయపడి హాస్పట్‌లొ చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకుని ఖమ్మంలొని వైద్యవాలకు వెళ్ళి పరామర్శించి పరిస్థితిపై వైద్యులనుఅడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాస్‌రావు, నాయకులు నర్సింగ్ శ్రీనివాస్‌రావు, ముత్యాల సత్యనారాయణ, అజ్మీరా వీరన్న, బత్తుల శ్రీనివాస్‌రావు, డేగల ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# 100 మందికి పైగా విద్యార్థులు 10/10 సాధించాలి

## – విద్యార్థులకు ఇబ్బందులు కలగకూడదు : కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్, ఏప్రిల్ 1 (మనం ప్రతినిధి):** పదవతరగతి పరీక్షలు రాసే విద్యార్థులలో 100 మందికిపైగా పరీక్షా ఫలితాలలో10/10 గ్రేడ్లు సాధించాలని, పరీక్షలు వ్రాసే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.శనివారం ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో 10వ తరగతి పరీక్షలకు సిద్దమవుతున్న విద్యార్థుల సౌకర్యాలు పై స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... 10వ తరగతి పరీక్షలు వ్రాసే దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు తప్పని సరిగా ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు.లేని పక్షంలో స్థానికంగా ఉన్న వసతి గృహాల్లో ఉచిత వసతితో పాటు భోజన సౌకర్యం కల్పించాలన్నారు.అలాగే మండలాల వారీగా హాజరవుతున్న విద్యార్థుల సంఖ్యతో పాటు ఎంతమంది ఉత్తీర్ణులవుతారు? వారిలో 10 కి 10 ఎంతమందికి వస్తున్నదన్నది అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో కనీసం 100 మందికైనా 10కి 10 సాధించాలని అన్నారు. రెసిడెన్షియల్ గా ఉన్న విద్యార్థులకు వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలన్నారు.వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రయాణించే విద్యార్థులకు ఓ.ఆర్.ఎస్.ద్రావణం ఒక గ్లాసు త్రాగించాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, విద్యాశాఖ అధికారి రామారావు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ ఎర్రయ్య, బిసి వెల్ఫేర్ అధికారి స్వామి, మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, ట్రైబల్ వెల్ఫేర్ ఆర్.సి.ఓ.రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం...

## – ఏప్రిల్ 5న చలో ఢిల్లీ విజయవంతం చేయాలి..

## – భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య

**మరిపెడ, ఏప్రిల్ 1 (మనం న్యూస్):** కేంద్రంలో పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అంతేగాక కార్పొరేట్ మతోన్మాదం అనుకూల నిర్ణయాలు చేస్తుందని వాటిని ప్రతిఘటించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (బీసీ డబ్ల్యూఎఫ్ – సిఐటియు) (అనుబంధ) సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశానికి ఆయన పాల్గొన్నారు. కార్మిక హక్కులు, కార్మిక చట్టాలు, రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు నాలుగు లేబర్ కోడ్స్ చట్టాలను రద్దు, విద్యుత్ సంస్కరణ బిల్లు, మహాత్మా గాంధీ జాతీయగ్రామీణ ఉపాధి పథకానికి బడ్జెట్ లో కోత కనీస వేతనం 200 నుండి 600 వరకు పెంచాలని, రైతు పండించిన పంటకు కనీసం మద్దతు ధర ప్రకటించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరింప చేయాలని డిమాండ్ చేశారు. వాటి రక్షణ కోసం ఏప్రిల్ 5న ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పార్లమెంటు ముట్టడిని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో కార్మిక, కర్షక సోదరులు ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమానికి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కే రాంబాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు దారావత్ వెంకన్న, మండల కార్యదర్శి మట్టే మురళి, కోశాధికారి మల్సూర్, వెంకన్న, యాదగిరి, తప్పట్ల శ్రీను, పాల్గొన్నారు.




# చిరుధాన్యాలతో ఆరోగ్యానికి మేలు

## – మునిసిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ సిందూర రవి

**మరిపెడ, ఏప్రిల్ 1 (మనం న్యూస్):** చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం ఎన్నో అనారోగ్య సమస్యలకు చక్కటి పరిష్కారమని మానవ శరీరానికి ఎంతగానో మేలు చేస్తాయని మునిసిపల్ చైర్పర్సన్ గుగులోత్ సింధూర రవి నాయక్ అన్నారు. శనివారం ఆమె మరిపెడ మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ భవనంలో సీడీపీవో శిరిష ఆధ్వర్యంలో నిర్వహించిన చిరుధాన్యాల ఆవశ్యకత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చిరుధాన్యాలపై అవగాహన, పిల్లల పెరుగుదల పర్యవేక్షణ గురించి ప్రత్యేకంగా పలు విషయాలను ప్రజలకు తెలియజేశారు. పిల్లలు చిన్నతనం నుండే పౌష్టికాహారం తీసుకున్నట్లయితే ఎత్తుకు తగినటువంటి బరువు కలిగి ఉంటారని వివరించారు. గర్భిణీ,బాలింతలు,కిశోర బాలికలు చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల రక్తహీనత లేకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గర్భిణీ స్త్రీలలో రక్తహీనత ఎక్కువగా ఉంటుందని, అలాంటివారు ఆకుకూరలు కూరగాయలు పాలు పండ్లతో పాటు చిరుధాన్యాలు రాగులు, సజ్జలు, జొన్నలు, మినుములు, కొర్రలు, అరికెలు, సామెలు మొదలగునవి ఆహారంగా తీసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు పోషక విలువలున్న ఆహారం, సిరి ధాన్యాలు తమ ఆహారంలో విరివిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు హతిరాం, ఎడెల్లి పరశురాములు,సఖి కోఆర్డినేటర్ అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.



# మనం మహబూబాబాద్

## స్రవంతి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రెడ్యా నాయక్

**మరిపెడ, ఏప్రిల్ 1 (మనం న్యూస్):** అబ్బాయిపాలెం గ్రామ శివారు బోడతండలో గుండెపోటుతో మరణించిన 13 ఏళ్ల చిన్నారి బోడ స్రవంతి కుటుంబాన్ని డోర్నకల్ శాసనసభ్యులు డి.యస్ రెడ్యా నాయక్ పరామర్శించారు. శనివారం బోడతండలో కార్యకర్తలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్రవంతి తల్లిదండ్రులను ఆయన ఓదార్చారు. మృతి చెందిన కారణాలను తెలుసుకున్నారు. వారి వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు,మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, బి అర్ ఎస్ నాయకులు రాంబాబు, అబ్బాయిపాలెం బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నారంరెడ్డి వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ జినక మణి ఇద్దయ్య, ఉప సర్పంచ్ బొడ రమేష్, నాయకులు జిన్నా బిక్షం, కురియాల వీరస్వామి, వెంకటప్పయ్య, రామోజీ, వినోద్, మంచ్యా నాయక్, తదితరులు ఉన్నారు.



## 33 మంది టెన్త్ విద్యార్థులకు పరీక్ష పాడ్, పెన్నులు పంపిణీ

**మరిపెడ, ఏప్రిల్ 1 (మనం న్యూస్):** మండలంలోని గిరిపురం కేజీబీవీ విద్యార్థులకు గ్రామ సర్పంచ్ పెద్ద బోయిన జనార్ధన్ చేయూతనిచ్చారు. ఏప్రిల్ 3 నుండి టెన్త్ క్లాస్ విద్యార్థులకు పరీక్షలు ఉన్న నేపథ్యంలో శనివారం 33 మంది విద్యార్థులకు పరీక్షా ప్యాడు పెన్నులను ప్రిన్సిపాల్ మాధవి సమక్షంలో ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మంచి హృదయంతో విద్యార్థులకు సహాయం అందిస్తున్న గ్రామ సర్పంచ్ ను ఆమె అభినందించారు. దాతలు అందిస్తున్న సహకార స్ఫూర్తితో విద్యార్థులు మంచి మార్కులను సాధించలని ఉన్నతమైన చదువులకు వెళ్లి అత్యున్నతమైన స్థాయిలో నిలవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో విద్యాలయ అధ్యాపక బృందం శ్రీలత, ఉపేంద్ర, సావిత్ర, లక్ష్మి, జ్యోతి, జరీనా, ఉమా, కనకమహాలక్ష్మి , విద్యార్థులు తదితరులు ఉన్నారు.



## చిరుధాన్యాలతోనే మెరుగైన ఆరోగ్యం

### – సర్పంచ్ బన్సీలాల్

**గార్ల, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** చిరు దాన్యాలతోనే మెరుగైన ఆరోగ్యం చేకూరుతుందని గార్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ అన్నారు. స్థానిక రైతువేధికలో ముల్కనూరు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం మానుకోట మహిళా, శిశు మాసోత్సవాలు కార్యక్రమానికి సర్పంచ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముందుగా గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బన్సిలాల్ మాట్లాడుతూ ఆహారంలో చిరు ధాన్యాలు అయిన కొర్రలు, సజ్జలు, జొన్నలు, సామలు,రాగులు తదితర వాటి వాడకం పెంచాలని, చిరు ధాన్యాల వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. సంపూర్ణ పౌష్టికాహార ఆరోగ్య రక్షణ ఇవ్వగల సామర్థ్యం చిరు ధాన్యాలకు ఉన్నాయని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలు చిరు ధాన్యాల భోజనం తీసుకుంటే.. వారిలో పెరుగుదల,ఆరోగ్యం బాగుంటుందన్నారు. దీనితో పాటు పాలు, గుడ్లు, తాజా, ఆకు కూరలు తదితర వాటిని క్రమం తప్పకుండా తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద కూడా చిరు ధాన్యాలతో వంటలు చేసుకొని తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ ఎల్లమ్మ, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు శారద, గోపమ్మ, సంపూర్ణ, అంగనవాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి మహిళ సంపూర్ణ ఆరోగ్యవంతమైన మహిళ కావాలి

## – జిల్లా కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, ఏప్రిల్ 1 (మనం ప్రతినిధి):** ప్రతి మహిళను ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద సంపూర్ణ ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత వైద్యులపై ఉందని జిల్లా కలెక్టర్ శశాంక స్పష్టం చేశారు.శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆరోగ్య మహిళ కార్యక్రమం పనితీరును సంబంధిత వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద నిర్వహించే 8 రకాల పరీక్షలను ముందుగా ప్రభుత్వ ఉద్యోగు లందరికీ నిర్వహించాలన్నారు.జిల్లాలో 5 ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలైన గంగారం, అయోధ్య పురం లలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించిన టెస్టుల నమూనాలతో పాటు పేషంటులను కూడా ఆర్ బి ఎస్ కే వాహనాల ద్వారా ఇతర పరీక్షల కొరకు ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలన్నారు. తొర్రూరు దంతాలపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో సేకరించిన నమూనాలతో పాటు పేషెంట్లను కూడా 102 వాహనాల ద్వారా జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తదుపరి టెస్టుల కొరకు తరలించాలన్నారు.కురవి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం జిల్లా కేంద్రానికి దగ్గర్లో ఉన్నందున రవాణాకు ఇబ్బందులు ఉండవని సేకరించిన నమూనాలతో పాటు పేషంట్లను తరలించా లన్నారు. తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ ద్వారా నమూనాల ఫలితాలను బట్టి తదుపరి చర్యలు తీసు కోవాలన్నారు. అవసరమయ్యే ఇతర టెస్టుల కొరకు రేడియాలజీలో ఉన్న ఆల్ట్రా సౌండ్స్ సిటీ స్కానింగ్ ఎక్స్రే వంటివి వినియోగించు కోవాలన్నారు. ఆరోగ్య మహిళ టెస్టులకు ప్రతి గురువారం శుక్రవారం లను కేటాయించాలన్నారు. ప్రతి ప్రాథమిక వైద్యానికి కేంద్రం నుండి తప్పనిసరిగా వారంలో ఎనిమిది మందికి పరీక్షలు నిర్వహించాలని మొత్తంగా ఐదు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలకు 40 మంది మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. గర్భిణీ సమస్యలతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలను కూడా ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేలా నోడల్ అధికారులను నియమించాలన్నారు. అలాగే ఆసుపత్రులకు తరలించిన పేషెంట్లకు కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో వసతి ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజు జిల్లా ఆసుపత్రుల పర్యవేక్షకులు శ్రీనివాస్ ఉపవైద్యాధికారులు డాక్టర్ అంబరీష ఉమా గౌరీ ప్రాంతీయ వైద్య అధికారి డాక్టర్ వైదేహి కంప్యూటర్ ఆపరేటర్స్ సావిత్రి సౌమిత్ తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్ల నిర్మాణంలో డోర్నకల్ నెం1

## – ఎమ్మెల్యే రెడ్యానాయక్‌హయాంలో రవాణ వ్యవస్థకు మహర్ధశ

## – రూ.25 కోట్లతో బీటీ రోడ్లు మంజూరు : గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు



**మరిపెడ, ఏప్రిల్ 1 (మనం న్యూస్):** బీటీ రోడ్ల నిర్మాణంలో డోర్నకల్ నియోజకవర్గం నెం.1 గా ఉందని, ఎమ్మెల్యే రెడ్యానాయక్ హయాంలో నియోజకవర్గం రవాణా వ్యవస్థలో ముందంజలో ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. శనివారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డోర్నకల్ నియోజకవర్గానికి నూతనంగా మంజూరై సుమారు రూ.25 కోట్లు బీటీ రోడ్ల వివరాలను వెల్లడించారు. కురవి మండలం కాకుండబోడుతండ–జంగిలికొండ క్రాస్ రోడ్డు 2.25 కిలోమీటర్ల రోడ్డుకు రూ.1.68 కోట్లు, పిల్లిగండ్లతండా– గుండ్రాతిపడుగు గ్రామం వరకు 2.25 కిలోమీటర్లు రూ.1.68 కోట్లు. సీరోలు మండలం బోడతండ–నాగార్జుకుంట 1.5 కిలోమీటర్ల 1.12 కోట్లు. గుండ్రాతిమడుగు పిల్లిగుండ్లతండ వయా తాట్యతండ మీదుగా 2 కిలోమీటర్లుకు రూ.1.50 కోట్లు, నర్సింహులపేట – పిచ్చిరాంతండ రూ.1.12కోట్లు, దాట్ల–సింగితండ చిల్లంచర్ల రోడ్డు 1.2 కిలోమీటర్లు రూ.90 లక్షలు, కొత్తతండ పీఆరోడ్డు–వంతడపలతండ రూ.90 లక్షలు, లక్ష్మీపురం–కొత్త పెల్లి కిలోమీటర్ రూ.75 లక్షలు, మరిపెడ శివాలయం–ఇటికలగడ్డతండ ఆనెపురం 2 కిలోమీటర్లు 1.50 కోట్లు, గోనే తండ – గుండెపూడి కిలోమీటర్కు రూ.50 లక్షలు, పూసలతండ–ఎడ్డెర్ల 2 కిలోమీటర్లు రూ.1.50 కోట్లు, గుండెపూడి–భూక్యతండ కిలోమీటర్ రూ.75 లక్షలు, తోప్లాతండా–మాచినపల్లి కిలోమీటర్కు రూ.75 లక్షలు. తాళ్లఊకల్–బాదావత్ తండా 2.5 కిలోమీటర్ల రూ.1.87 కోటల నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నియోజక వర్గానికి సుమారు రూ.25 కోట్లతో రోడ్లుమంజూరు చేయించిన ఎమ్మెల్యే రెడ్యానాయక్ కు డోర్నకల్ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు గుగులోతు రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదరవీందర్, బీఆర్ఎస్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు దిగజర్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు దిగచర్ల ముఖేష్, గంధసిరి కృష్ణ, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు కోర్సెస్, కెరీర్స్ పుస్తకాల పంపిణీ

## – నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి



**పెద్దవంగర, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** ఒక వ్యక్తి తన కాళ్ళ మీద తన నిలబడేలా చేసేదే విద్య అని నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి అన్నారు, శనివారం రోజున మండలంలోని వడ్డెకొత్తపల్లి పెద్దవంగర హై స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులందరికి కోర్సెస్ మరియు కెరీర్ పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి మాట్లాడుతూ ఆయిస్టర్ స్వచ్ఛంద సేవా సంస్థ సీఈవో వేముల శరత్ బాబు సహకారంతో హైదరాబాదులోని వైదేహి జిరాక్స్ సెంటర్ ఘనపురం పవన్ జ్ఞాపకార్థంగా పుస్తకాలను పంపించగా నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి చేతుల మీదుగా మండలంలో ఉన్నటువంటి పదవ తరగతి విద్యార్థులకు అందించామన్నారు. కోర్సెస్ మరియు కెరీర్స్ పుస్తకాలను అందించినటువంటి ఆయిస్టర్ స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ సంస్థ ఎన్నో సంవత్సరాలుగా పేద విద్యార్థులకు సహాయం చేయడం, అనాధలకు, వృద్ధులకు మేమున్నామనే భరోసా కల్పించడం, సమాజంలో యువత పాత్రపై జాతీయ అంతర్జాతీయ కార్యక్రమాలను నిర్వహించడం, వంటివి చేయడం చాలా హర్షించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్దవంగర మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుల్లపల్లి సదానందం, ప్రధాన కార్యదర్శి పానుగోతు బాలాజీ, సుదగాని యాకన్న, తెలంగాణ యూత్ అధ్యక్షులు తంగళ్ళపల్లి కిరణ్ చారి, పాక అనిల్, వెలుమ బీరన్న, ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్, ఎర్రోజు విజయ్ కుమార్, ఉపాధ్యాయులు యాకయ్య, సురేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్‌పై వేటు బిజెపి పతనానికి నాంది

## – మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు



**గార్ల, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ సభ్యత్వ అనర్హత వేటు బిజెపి ప్రభుత్వ పతనానికి నాందని గార్ల మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు అన్నారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున కర్గే, తెలంగాణ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి జిల్లా పిసిసి అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి ల పిలుపు మేరకు పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీ సభ్యత్వ అనార్హతవేటుపై దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.అందులో భాగంగా శనివారం స్థానిక వర్తక సంఘం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకులరామారావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై పోరాడుతామని, 2023 2024 సంవత్సరంలో జరగబోయే ఎన్నికల్లో ప్రజల పక్షాన నిలబడి పార్టీని గెలిపించడానికి సైనికుల్లా శ్రమిస్తామని అన్నారు.అనంతరం రాహుల్ గాంధీపై అనర్హత వేటును ఎత్తివేయాలని కోరుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నేతగాని నాగేశ్వరరావు, బానోత్ రాహుల్ ,బాలు, బావు సింగ్ ,మోహన్, వస్య ,సక్రు ,వెంకటేశ్వర్లు, చంద్రు,సురేష్ పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ నూతన పాఠశాల పరిశీలన



**పెద్దవంగర, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మండల ప్రత్యేక అధికారి ఖుర్షీద్ ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డితో కలిసి పరిశీలించారు, శనివారం రోజున మండలంలోని చిన్నవంగర దగ్గర నూతనంగా నిర్మించిన బాలికల కస్తూర్బా గాంధీ పాఠశాలను పరిశీలిస్తూ పనులు ఎంతవరకు పూర్తయినయని అడిగి తెలుసుకున్నారు, వచ్చే అకాడమిక్ ఇయర్ కు విద్యార్థులకు అందులోనే విద్యా బోధన జరగాలని, అందుకోసం పెండింగ్ పనులు ఏమున్న త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఏఈ అశోక్, పాఠశాల ప్రత్యేక అధికారి స్రవంతి తదితరులు ఉన్నారు.

# మంత్రి ఎర్రబెల్లిని కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**పెద్దవంగర, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** మండల కాంప్లెక్స్ పనుల మంజూరు త్వరగా ఇప్పించి కార్యాలయ భవన నిర్మాణాలను చేపట్టడానికి ఆదేశాలు ఇవ్వాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును మర్యాదపూర్వకంగా బిఆర్ఎస్ మండల నాయకులు కలిశారు, శనివారం రోజున బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య తోపాటు మండల నాయకులు మంత్రి ఎర్రబెల్లిని హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో కలిసి సిడిఎఫ్ నిధులు మంజూరు చేయాలని కోరగా వెంటనే మంత్రి ఎర్రబెల్లి సంబంధిత అధికారులకు ఆదేశించారు, మంత్రిని కలిసిన వారిలో పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు జాటోత్ నెహ్రూ నాయక్, తొర్రూర్ మాజీ ఏఎంసి చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పాలకుర్తి యాదగిరి రావు, మాజీ ఎంపీటీసీ మరియు మండల పార్టీ ప్రచార కార్యదర్శి పసులేటి వెంకట్రామయ్య, నాయకులు ముప్పాల సురేష్, గిరగాని రవి తదితరులు ఉన్నారు.

# జన్మనిచ్చిన ఊరికి సేవ చేయండి : రావుల



**పెద్దవంగర, ఏప్రిల్ 1 (మనం న్యూస్) :** జన్మనిచ్చిన ఊరు కోసం ప్రతి వ్యక్తి ఎంతోకొంత సేవ చేయాలని టూవెల్ హెల్త్ క్యాపిటల్ సీఈవో రావుల కర్ణాకర్ అన్నారు, శనివారం రోజున మండలంలోని గంట్లకుంట గ్రామంలో హనుమాన్ గుడి వద్ద భక్తుల సౌకర్యార్థం నూతనంగా బోరు వేయించి మోటారు పెట్టించడం జరిగిందని, దీని విలువ సుమారు 65 వేల రూపాయలు ఖర్చయిందని రావుల కరుణాకర్ అన్నారు, ఈ గ్రామంలో పుట్టి పెరిగి వివిధ స్థానాలలో, ప్రదేశాలలో స్థిరపడినటువంటి ప్రతి వ్యక్తి ఊరు కోసం ఎంతో కొంత సేవ చేసి జన్మనిచ్చినటువంటి ఊరును అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు, జన్మనిచ్చిన గ్రామం కోసం మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి ఎప్పుడూ ముందుంటానని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆంజనేయ భక్త కమిటీ సభ్యులు జిలకర అశోక్, బంధు వెంకన్న, రావుల సత్తయ్య, మద్దెల నాగేశ్వరరావు, ముత్తినేని సోమన్న, కన్నె సంతోష్, సతీష్, కొమరమల్లు, హరిబాబు, శ్రీకాంత్, ప్రసాద్, గులాం అహ్మద్, మహేష్, సంపత్, మెకానిక్ అంజనా చారి, నరేష్ తదితరులు ఉన్నారు.